# రాజ్యము, నిబంధనలు మరియు పాత నిబంధన యొక్క ప్రామాణిక గ్రంథము

నాలుగవ పాఠము

## పాత నిబంధన యొక్క ప్రామాణిక గ్రంథము

Manuscript

thirdmill
Biblical Education. For the World. For Free.

© 2012 థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

సర్వహక్కులు ప్రచురణకర్తలవే. ఈ ప్రచురణలోని ఏ భాగమైనను ఏ రూపములోనైనను లేదా ఏ సాధనము ద్వారానైనను ప్రచురణకర్తలైన, థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్, ఐఎన్సి, 316 లైవ్ ఓక్స్ బిఎల్విడి, కాసిల్ బెర్రీ, ఫ్లోరిడా 32707, నుంచి వ్రాతమూలకమైన అనుమతి పొందకుండా పునఃసమీలలో క్లుప్తంగా ఉల్లేఖింపబడుట, వ్యాఖ్యానించుట, లేదా పాండిత్యము సంపాదించు ఉద్దేశం కొరకు మినహాయిస్తే, పునఃర్ముద్రింపబడకూడదు.

మరొక విధంగా సుచింపబడితే తప్ప ఇందులోని లేఖన ఉల్లేఖనములన్నియు తెలుగు OV వెర్షన్ నుండి తీసికొనబడినవి. కాపిరైట్ © ది బైబిల్ సొసైటీ అఫ్ ఇండియా.

## థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

1997లో స్థాపింపబడిన థర్డ్ మిలీనియం పరిచర్యలు ఒక లాభాపేక్షలేని క్రైస్తవ వ్యవస్థగా లోకమునకు ఉచితముగా బైబిలు సంబంధమైన విద్యను సమకూర్చు నిమిత్తము ప్రతిష్టింపబడింది.

**బైబిలు విద్య. లోకము కొరకు. ఉచితముగా.**

వర్తమాన కాలములో హితమైన, లేఖనానుసారమైన క్రైస్తవ నాయకత్వ శిక్షణ కొరకు ఇతోధికంగా అధికమవుతున్న విశ్వవ్యాప్త అవసరతకు ప్రతిస్పందనగా, మేము తేలికగా ఉపయోగించడానికి వీలైన, దాతల పోషణతో, బహుముఖ ప్రసార మాధ్యమముల ద్వారా ప్రయోగింపబడగల వేదపాఠ అధ్యయన శాల పాఠ్య క్రమమును ఐదు ప్రధాన భాషలలో (ఇంగ్లీష్, స్పానిష్, రష్యన్, మాండరిన్ చైనీస్, మరియు అరబిక్) సిద్ధం చేస్తున్నాము మరియు ఇది అత్యావశ్యకమైయున్నవారికి, ప్రాథమికంగా సంప్రదాయిక విద్యనభ్యసించడానికి అందుబాటులేని, లేదా ఆర్థికంగా భరించలేని క్రైస్తవ నాయకులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నాము. పాఠములన్నియు రచింపబడినవి, రూపొందింపబడినవి, మరియు సంస్థలోపలే సిద్ధంచేయబడుతున్నవి, మరియు శైలి మరియు నాణ్యతలో హిస్టరీ ఛానల్©లో ప్రసారమగువాటి వలెనున్నవి. క్రైస్తవ నాయకులకు శిక్షణ నిచ్చుటకు ఈ అసమానమైన, ఖర్చుకు తగిన ఫలితమునిచ్చు పద్ధతి చాలా కార్యసార్థకమైనదై యున్నదని ప్రపంచమందంతటను రుజువయ్యింది. విద్య మరియు సజీవ వ్యంగ్య చిత్రముల ఉపయోగములో ప్రయోజనపడు విశిష్టమైన వీడియో చిత్రముల ఉత్పత్తి విషయంలో మేము టెల్లి అవార్డ్స్ గెలుచుకున్నాము, మరియు మా పాఠ్య క్రమము ప్రస్తుతము 192 కంటే ఎక్కువ దేశాలలో ప్రయోగింపబడుతుంది. థర్డ్ మిలీనియం పరిచర్యల యొక్క సాహిత్యం మొదలగు వస్తువులైన డీవీడీ, ముద్రణ, ఇంటర్నెట్, ఉపగ్రహ దూరదర్శిని ప్రసారములు, మరియు రేడియో మరియు దూరదర్శిని ప్రసారముల రూపంలో వాడబడుతున్నవి.

ఈ పరిచర్యలను గూర్చి మరియు మీరు మాతో కలసి ఎలా పరిచర్య చేయవచ్చునో తెలిసికొనగోరుచున్నట్లయితే, అదనపు సమాచారం కొరకు http://thirdmill.org ను సందర్శించండి.

# విషయ సూచిక


ఉపోద్ఘాతము ........ 1

ఒక అద్దముగా ప్రామాణిక గ్రంథము ........ 2

**మూలాధారం ........ 3**

లేఖనముల స్వభావము ........ 3

బైబిలు సంబంధమైన ఉదాహరణములు ........ 5

**ప్రధాన విషయము ........ 6**

సిద్ధాంతములు ........ 6

ఉదాహరణములు ........ 7

వ్యక్తిగత అవసరతలు ........ 8

ప్రామాణిక గ్రంథం, ఒక కిటికీ ........ 9

**మూలాధారం ........ 10**

లేఖనముల స్వభావము ........ 11

బైబిలు సంబంధమైన ఉదాహరణములు ........ 15

**ప్రధాన విషయము ........ 16**

సమకాలీనమైన తక్షణ ఛాయాపటము ........ 16

భిన్న కాలిక జాడ ........ 19

పటముగా ఉపయోగపడు ప్రామాణిక గ్రంథం ........ 24

**మూలాధారం ........ 25**

లేఖనముల స్వభావము ........ 26

బైబిలు సంబంధమైన ఉదాహరణములు ........ 30

**ప్రధాన విషయము ........ 33**

రచయిత ........ 33

శ్రోతలు ........ 35

దస్తావేజు ........ 37

ముగింపు ........ 40





వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# రాజ్యము, నిబంధనలు మరియు పాత నిబంధన యొక్క ప్రామాణిక గ్రంథము

నాలుగవ పాఠము

పాత నిబంధన యొక్క ప్రామాణిక గ్రంథము

## ఉపోద్ఘాతము

మనము ఒక సుదీర్ఘ ప్రయాణం చేయవలసినప్పుడు, చాలినన్ని వివరాలు మరియు ఆధారపడదగిన ఆదేశాలు, ఆ త్రోవను సుపరిచితముగా ఎరిగిన ఎవరినైనా ఒకరిని అడిగి వ్రాసుకొనడం చాలా సార్లు సహాయకరంగా ఉంటుంది. అవును, మనము వెళ్లవలసిన మార్గము యొక్క సాధారణ దిశ తెలిసియుండుట చాలా సహాయకరంగా ఉంటుంది; సరికదా, దానిని గూర్చి ఒక విశాల స్థూలదృష్టి కలిగియుండుట ఎల్లప్పుడు మంచిది. కాని మనము ఆ మార్గంలో వెళ్తూ సరైన మలుపు, సరైన సమయంలో వచ్చినప్పుడు జటిలమైన పరిస్థితులను తరచుగా ఎదుర్కొనుచుంటాము. కాబట్టి, సవివరమైన మార్గనిర్దేశనములను కలిగియుండుట కూడా సహాయకరంగా ఉంటుంది.

అవును, సరిగ్గా ఇటువంటి విషయమే క్రీస్తును వెంబడించువారి విషయంలో కూడా వాస్తవమైయున్నది. ఊహించుకోడానికి అత్యంత గొప్పదైయున్న ప్రయాణాలలో మనము ఒకదానిని చేపట్టాము, ఈ ప్రయాణం దేవుని రాజ్యము యొక్క రాకడతో ముగుస్తుంది. గనుక ఈ అంతిమ ప్రాప్తిని మన మనస్సులో ఉంచుకొనడం మంచిది; బృహత్ దృశ్యాన్ని తెలుసుకోడానికి ఇది సహాయపడుతుంది. కాని ఈ క్రైస్తవ బాటలో పయనించడం అప్పుడప్పుడు ఎంతో సంక్లిష్టమైనదై యుండగలదు గనుక విశాలమైన భావనలు మరియు సాధారణ సూత్రాలు మనకు అవసరమవుతాయి; అధికారపూర్వకమైన, సవివరమైన ఆదేశాలు కూడా మనకు అవసరమవుతాయి. ఈ విధమైన మార్గనిర్దేశకములను దేవుడు మనకు పాత నిబంధన ప్రామాణిక గ్రంథంలో ఇచ్చాడు.

రాజ్యము, నిబంధనలు మరియు పాత నిబంధన యొక్క ప్రామాణిక గ్రంథము అనే శీర్షికన మనము పాత నిబంధనను గూర్చి చేయుచున్న అవలోకనము సంబంధమైన పాఠములలో ఇది నాలుగవ పాఠము. ఇంతకు ముందు పాఠములలో, పాత నిబంధన దేవుని రాజ్యమును గూర్చినదియు, దేవుడు తన రాజ్యమును నిబంధనల ద్వారా నిర్వహిస్తుంటాడని తెలుపునదియునైన పుస్తకమై యున్నదని మనము చూశాము. ఈ పాఠమునకు మేము, "పాత నిబంధన యొక్క ప్రామాణిక గ్రంథం" అనే శీర్షికనిచ్చాము. పాత నిబంధన మన "ప్రామాణిక గ్రంథమై" యున్నది, ఇది "నిర్ణీత ప్రమాణము" లేదా "ప్రమాణము" అని అర్థమిచ్చు ఒక ప్రాచీనమైన పదమైయున్నది, ఈ ప్రామాణిక గ్రంథం దేవునితో నిబంధన సంబంధంగలవారై జీవిస్తూ ఆయన రాజ్యమును వెదుకుచుండు దేవుని ప్రజలకు అధికారపూర్వకమైన, సవివరమైన ఆదేశములను సమకూర్చుతుంది.

ఈ పాఠములో, పాత నిబంధన ప్రామాణిక గ్రంథం నిర్దిష్టమైన మార్గనిర్దేశనమును మనముందుంచు తీరును మరియు మనము దానిని కనుగొనగల విధానమును మనము అన్వేషిస్తాము. మనము



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

మున్ముందు చూడబోతున్నట్టు, పాత నిబంధన ఉపదేశము దేవుని ప్రజలకు చేరడానికి ముఖ్యమైన మార్గములు మూడు ఉన్నాయి, గనుక మనము ఈ మార్గములను మూడు ఉపమాలంకారముల దృష్టికోణంలో వర్ణించుదాము. మొదట, ఒక అద్దము వలె ప్రాథమికంగా మన ఆందోళనల నుండి తలెత్తు ప్రశ్నలను మరియు ప్రధానాంశములను అధికారపూర్వకంగా ప్రతిబింబిస్తూ, పాత నిబంధన మనకు ఎలా పనికివచ్చుచున్నదో చూద్దాము. రెండవదిగా, దేవుని ప్రజలు ఆయనను తగిన విధంగా సేవించు మార్గనిర్దేశకములనిస్తూ గతంలో చోటుచేసుకొనిన ప్రాముఖ్యమైన సంఘటనలను గూర్చిన అధికారపూర్వకమైన రికార్డులను అది సమకూర్చుతూ, చరిత్ర విషయంలో పాత నిబంధన మనకు ఒక కిటికీయై యుండుటను గూర్చి చెప్పుకొంటాము. మూడవదిగా, పాత నిబంధన ప్రామాణిక గ్రంథాన్ని ఒక పటముగా, గతంలో దేవుని ప్రజలను ప్రత్యేకమైన రీతులలో ప్రభావితం చేయవలెననియు, యుగయుగాలుగా అన్వయింపబడునట్లు వారి మానవ కారకుల చేత రూపొందింపబడిన చిత్తరువుల సాహిత్య సంబంధమైన పరంపరలుగా చూస్తాము.

ఈ విషయాలను మనము తెలుసుకొనే విధానం ఎక్కువగా ఉద్ఘాటనను గూర్చిన విషయాలకు సంబంధించినదై యుంటుంది, కాని మన అధ్యయనము నిమిత్తమై వీటిని వేరు వేరుగా చూద్దాము. పాత నిబంధన ప్రామాణిక గ్రంథం అద్దము వంటిదైయున్న విధానములను, దానిని మనము చదువునప్పుడు తలెత్తు ప్రశ్నలను మరియు ప్రమేయములను మననం చేస్తూ పరిశీలనగా చూడటంతో మొదలుపెట్టుదాము.

## ఒక అద్దముగా ప్రామాణిక గ్రంథము

మీరు కొందరు స్నేహితులతో కలిసి ఏదైనా ఒక పుస్తకమును చదివునప్పుడు, కొన్ని విషయాలు మీ ఆసక్తిని ఆకర్షిస్తుండగా, ఇతర విషయాలు ఇతరుల ఆసక్తిని ఆకర్షిస్తుంటాయనే విషయాన్ని మీరెప్పుడైనా గమనించారా? “ఈ అధ్యాయంలో మీరు చదువుతున్న అత్యంత ముఖ్యమైన విషయమేమైయున్నది?” అని నీతో కూడా నున్న మీ స్నేహితులను అడిగినట్లయితే, ఒక్కొక్కరు ఒక్కొక్క సమాధానమిస్తారు. ఇప్పుడు, అనేక సార్లు, ఒకరు సరైన సమాధానాన్నిస్తున్నారు, ఇతరులు తప్పుడు సమాధానాలనిస్తున్నారనేది సరికాదు; కాని, మనుష్యులు వారు చదువుచుండు విషయాల్లోని వేర్వేరు కోణాలపై తమ దృష్టిని కేంద్రీకరిస్తారు, ఎందుకనగా వారందరు వారికి ప్రత్యేకంగా ముఖ్యమైనవైయున్న విషయాలనే గుర్తిస్తుంటారు.

మనము పుస్తకములను చదువునప్పుడు, తరచుగా వాటిని అద్దములుగా ఎంచుతుంటాము, పుస్తకములు మన ఆసక్తులను మరియు ఆందోళనలను ప్రతిబింబించుచుండగా వాటిలో మనలను మనమే చూచుకొంటుంటాము. పురుషులు వారికి ఆసక్తికరముగా నున్న విషయాలను గమనిస్తుంటారు, స్త్రీలు తరచుగా వారికి మరి ఎక్కువ ఆసక్తికరంగా నున్న ఇతర విషయాలను గమనిస్తుంటారు; వృద్ధులైన యవ్వనులైనా, ఇతడైనా అతడైనా — ఎంతో కొంత మేరకు, మనమందరము మనకు ఎక్కువ అవసరమైయున్న, ఆసక్తికరమైనవైయున్న విషయాలపైనే మన దృష్టిని కేంద్రీకరిస్తూ మనము చదివేదాని



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

పట్ల ప్రతిస్పందిస్తాము. చాలా వరకు ఇదే విధంగా, విశ్వాసులైన క్రైస్తవులు తరచుగా పాత నిబంధన వారి ఆసక్తులను, అభిరుచులను ప్రతిబింబిస్తున్న ఒక అద్దమైయున్నట్టు తరచుగా పరిగణిస్తుంటారు. ఈ ఇతివృత్తములు మరియు అంశములు చెప్పుకోదగినంత ప్రాముఖ్యమైనవి కాకపోయినప్పటికిని లేదా మనము చదువుచుండు బైబిలు వాక్యభాగాలలోని అల్పమైన కోణాలైయున్నప్పటికిని, మన ఆందోళనలు, మన సవాళ్లను గూర్చి పాత నిబంధన ఏమని సెలవిస్తున్నదో అని వెదకుతుంటాము. పాత నిబంధన ప్రామాణిక గ్రంథమును గూర్చిన ఈ అందుబాటును మనము "ప్రాతిపదికపూర్వకమైన విశ్లేషణ" అని పిలుస్తున్నాము ఎందుకనగా అది మనకు ముఖ్యమైనవైయున్న ఇతివృత్తములను లేక అంశములను నొక్కి వక్కాణిస్తున్నది.

పాత నిబంధన యొక్క ప్రాతిపదికపూర్వకమైన విశ్లేషణను అన్వేషించడానికి, మనము రెండు విషయాలను చూద్దాము: మొదటిది, ప్రాతిపదికపూర్వకమైన విశ్లేషణను గూర్చిన మూలాధారం; రెండవది, ప్రాతిపదికపూర్వకమైన విశ్లేషణను గూర్చిన సమహారమధ్యము. మొదటిది, ప్రాతిపదికపూర్వకమైన విశ్లేషణతో పాత నిబంధనను అన్వేషించుటను గూర్చిన మూలాధారమును చూద్దాము. ఈ అందుబాటునకుగల న్యాయసమ్మతమైన వివరణమేమిటి?

## మూలాధారం

పాత నిబంధన ప్రామాణిక గ్రంథము యొక్క అధికారపూర్వకమైన ఆదేశములను కనుగొనుటకు, ప్రాతిపదికపూర్వకమైన విశ్లేషణ, ప్రయోజనకరమైన పనిముట్టుగా ఉన్నదని పరిగణించడానికి కనీసం రెండు మార్గములైనా ఉన్నాయి. మొదటిది, మనము దానిని ఈవిధంగా చదవాలని లేఖనముల స్వభావమే మనలను ప్రోత్సహిస్తున్నది. రెండవది, ప్రాతిపదికపూర్వకమైన విశ్లేషణను ఉపయోగించు బైబిలు సంబంధమైన రచయితలు మరియు విశేషమైన వ్యక్తులను గూర్చిన ఉదాహరణములు ఉన్నాయి. ప్రాతిపదికపూర్వకమైన విశ్లేషణను లేఖనముల స్వభావము ఎలా ప్రామాణికం చేస్తున్నదో మొదట చూద్దాము.

### లేఖనముల స్వభావము

ప్రాతిపదికపూర్వకమైన విశ్లేషణ పాత నిబంధనను చదవడానికి ఒక సముచితమైన విధానమైయున్నది, ఎందుకనగా బహు చక్కగా రచింపబడిన చెప్పుకోదగినంత విస్తృతమైన రచనల వలెనే, పాత నిబంధనలోని వాక్యభాగములు అనేకమైన వేర్వేరు అంశాలను గూర్చి తెలుపుతున్నవి. అవి ఒకే సమయంలో ఒకటి కంటె ఎక్కువ విషయాలకు సంబంధించిన అంతర్భావాలుగలవై యున్నవి. దురదృష్టవశాత్తు, పాత నిబంధనలోని వాక్యభాగాల అర్థమును గూర్చి సదుద్భుద్ధిగల అనేక మంది క్రైస్తవులు తరచుగా అత్యంత సరళముగా ఉండు ధోరణులలో తలంచుతుంటారు. బైబిలు సంబంధమైన వాక్యభాగాలు చాలా తక్కువ సమాచారమును మనముందుంచినవన్నట్టుగా ప్రవర్తిస్తుంటారు. ఒక వాక్యభాగము యొక్క అర్థం ఇదైతే, మరొక వాక్యభాగము యొక్క అర్థం మరొకటని అనుకుంటుంటారు. ఈ విశ్వాసులు తరచుగా ఒక

వాక్యభాగములోని ప్రాముఖ్యమైన లేదా, ప్రముఖమైన ప్రధానాంశములపై మాత్రమే విశేషంగా తమ దృష్టిని కేంద్రీకరిస్తూ, ఇదే వాక్యభాగం తెలుయజేయు అల్పమైన అంశాలను అలక్ష్యం చేస్తుంటారు.

కాని మనము చదువుచుండు పాత నిబంధన వాక్యభాగాల అర్థం వాస్తవానికి మరి ఎక్కువ జటిలమైనదని అర్థం చేసుకోడానికి జాగ్రత్తతో కూడిన అర్థానువాదం మనకు సహాయకరంగా ఉంటుంది. విశేషంగా లేజరు కిరణము వలె ఉండుట కంటె, దానికి బదులుగా ఆ వాక్యభాగము యొక్క అర్థం నెమ్మదిగా మరి ఎక్కువ సన్నిహితంగా పరివ్యాప్తమైయున్న వెలుగు కిరణముతో పోల్చబడుతుంది. మొదటిగా, కొన్ని ఇతివృత్తములు చాలా ప్రాముఖ్యమైనవి; వాక్యభాగం దాని వెలుగును వాటిపై చాలా విస్తృతంగా వ్యాపింపజేస్తుంది. వీటిని మనము ఒక వాక్యభాగమును గూర్చిన "ప్రముఖమైన ప్రధానాంశములు" అని పిలువవచ్చు. రెండవదిగా, అతి బలహీనమైన వెలుగు కిరణాలు విరజిమ్మబడుతున్నాయన్నట్టుగా, ఇతర అంశాలకు ఎక్కువగా పైపై వివరణ మాత్రమే ఇవ్వబడుతుంది. వీటిని మనము ఒక వాక్యభాగమును గూర్చిన "అప్రధానమైన ప్రధానాంశములు" అని పిలువవచ్చు. మూడవస్థానంలో, ప్రయోగాత్మకమైన ప్రయోజనాలన్నిటి దృష్ట్యా, కొన్ని అంశాలు లేదా ప్రధానాంశాలను గూర్చి మనము చదివే వాక్యభాగములు ఎటువంటి వివరములనైనను తెలియజేయడము లేదని చెప్పుకొనునంతగా సంబంధం లేనివైయున్నట్టు కనబడుతాయని కూడా మనము చెప్పుకొనవలసియుంటుంది. వీటిని మనము "అన్యమైన ప్రధానాంశములు" అని పిలువవచ్చు. ప్రాతిపదికపూర్వకమైనవిశ్లేషణ ఇటువంటి ప్రధానాంశములను గుర్తిస్తూ, తరచుగా మన ఆసక్తిని పాత నిబంధన వాక్య భాగములు తెలియజెప్పు అప్రధానమైన లేదా అల్పమైన అంశములను గూర్చిన అమరిక వైపు మళ్లిస్తుంది. అయితే అల్పమైన లేక అప్రధానమైన ఇవే అంశాలు మనకు ఆసక్తికరమైనవైనప్పుడు, ప్రాతిపదికపూర్వకమైన విశ్లేషణను గూర్చిన మన అధ్యయనమునకు అవి ప్రాథమికమైన విషయాలవుతాయి.

వాస్తవంగా మన భావమేమైయున్నదో తెలుసుకోడానికి, బైబిలులోని మొట్టమొదటి వచనాన్ని, అనగా ఆది. 1:1ని చూద్దాము. అక్కడ ఇలా చదువుతాము:

> ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను (ఆది. 1:1).

"ఈ వచనము బోధిస్తున్న విషయమేమిటో?" అని మనలను మనము ప్రశ్నించుకొనవలసి యున్నట్లయితే, దీనికి సమాధానం చాలా సామాన్యమైనదని — "ఈ లోకమును దేవుడు సృజించాడని" ఆదికాండము 1:1 మనకు తెలియజేస్తుంది అని మొదటి చూపులోనే మనము అనుకొనవచ్చు. ఈ వచనములోని ముఖ్యాంశాన్ని క్రోడీకరించడానికి ఇది న్యాయసమ్మతమైన విధానమని బహుశా మనలో ఎక్కువ మందిమి ఏకీభవించవచ్చు. కాని, ఈ సారాంశము సత్యమై యుండవచ్చు కాని, మనలను మనము ఈ ప్రధానాంశం వరకే పరిమితం చేసుకొన్నట్లయితే, మనము ఈ వచనము తెలియజేయుచున్న ఇతర అనేక ప్రధానాంశములను అలక్ష్యం చేస్తాము.

ఇంతకీ, ఈ మాటలలో ఎన్ని ప్రధానాంశాలు లేక ప్రధాన భావాలు కనబడుతున్నాయి? వాస్తవానికి, సంబంధిత జాబితా చాలా పెద్దదిగా ఉన్నది. దేవుడు ఈ లోకమును సృజించాడనే వాస్తవాన్ని తెలియజేయడమేగాక, ఈ వచనము "దేవుడున్నాడు" మరియు "సృష్టి కంటె ముందు దేవుడున్నాడు" వంటి

దైవశాస్త్ర సంబంధమైన ప్రధానాంశములను తెలియజెప్పుతున్నది. సృజించడానికి దేవుడు చాలినంత శక్తిమంతుడై యున్నాడు మరియు దేవుడు సృష్టికర్తయని అంగీకరించాలి అని కూడా ఈ వచనం మనకు తెలియజేయుచున్నది. ఆది. 1:1 వారి దృష్టిని ఎక్కువగా సృష్టిపై కేంద్రీకరించు అనేక విషయాలను కూడా తెలియజేయుచున్నది. సృష్టికి సంబంధించిన సంఘటన ఒకటి ఉండినది, సృష్టి స్వయం సమృద్ధమైనది కాదు, పరలోకమనేది సృష్టి యొక్క ఒక పరిమాణమైయున్నది, భూమి సృష్టి యొక్క పరిమాణమై యున్నదనే వాస్తవాన్ని అది మనకు తెలియజేయుచున్నది. ఈ ఒక్క వచనము అల్పమైన ఈ ప్రధానాంశములన్నిటిని గూర్చి తెలియజేయుచున్నందు వలన, మనము న్యాయ సమ్మతంగా మన దృష్టిని వాటిలో ఏ ఒక్క దానిపైనైనను కేంద్రీకరింపవచ్చు.

గనుక, ఆది 1:1 వంటి ఒక్క వచనములోనే ఇంత ఎక్కువ ప్రధానాంశములున్నట్లయితే, పెద్ద పెద్ద వాక్యభాగాలలో యింకెన్ని ప్రధానాంశాలుంటాయో ఒక సారి ఊహించండి. పాత నిబంధనలోని అత్యధిక వాక్యభాగాలు మనము వాటికి ఆపాదించు అనేక ఆసక్తికరమైన విషయాలు మరియు సందేహాలతో లెక్కలేనన్ని సంబంధాలుగల అనేక అంశాలను గూర్చి తెలియజేస్తుంటాము. అన్య అంశాలలో నుండి ప్రాధాన్యమైన మరియు అప్రాధాన్యమైన ప్రధానాంశములేవో తారతమ్యమును కనిపెట్టడంలో మనము తగు జాగ్రత్తపరులై యున్నంత వరకు, పాత నిబంధన యొక్క అధికారపూర్వకమైన వివరణాత్మక ఆదేశమును వివేచనాపూర్వకంగా తెలుసుకొనుటకు ప్రాతిపదికపూర్వకమైన విశ్లేషణను ప్రయోగించుట సంపూర్తిగా సమంజసమవుతుంది.

## బైబిలు సంబంధమైన ఉదాహరణములు

ప్రేరేపింపబడిన బైబిలు సంబంధమైన రచయితలు తామే పాత నిబంధనను ఈ విధంగా అర్థంచేసుకొన్నారని గుర్తించడము ప్రాతిపదికపూర్వకమైన విశ్లేషణ యొక్క న్యాయసమ్మతమును మనము తెలుసుకొనుటకు మరొక మార్గమైయున్నది. వారు తెలియజెప్పిన ఉదాహరణములను మనము చూచునప్పుడు, వారు తరచుగా ఎక్కువ అల్పమైనవైయున్న పాత నిబంధన వాక్యభాగాల కోణాలపై తమ ఆసక్తిని నిలిపారనే విషయం వెంటనే రుజువవుతుంది ఎందుకనగా ఈ కోణాలు వారి సొంత అభిలాషలకు అనుగుణంగా ఉండినవి. హెబ్రీ. 11:32-34లో గల ముఖ్యమైన ఉదాహరణమును గమనించండి:

> ఇకను ఏమి చెప్పుదును? గిద్యోను, బారాకు, సమ్సోను, యెఫ్తా, దావీదు, సమూయేలను వారిని గూర్చియు, ప్రవక్తలను గూర్చియు వివరించుటకు సమయము చాలదు. వారు విశ్వాసముద్వారా రాజ్యములను జయించిరి; నీతికార్యములను జరిగించిరి; వాగ్దానములను పొందిరి; సింహముల నోళ్లను మూసిరి; అగ్ని బలమును చల్లార్చిరి; ఖడ్గధారను తప్పించుకొనిరి; బలహీనులుగా ఉండి బలపరచబడిరి; యుద్ధములో పరాక్రమశాలులైరి; అన్యుల సేనలను పారదోలిరి (హెబ్రీ. 11:32-34).

న్యాయాధిపతుల పుస్తకంలోని యోఫ్తా మరియు సంసోను కథలు తెలిసియున్నవారెవరైనను న్యాయాధిపతుల గ్రంథం ఈ ఇద్దరిని చెప్పుకోదగినంత ప్రశంసాత్మకంగా నివేదించలేదని ఎరిగియుందురు.

న్యాయాధిపతుల పుస్తకంలోని ప్రముఖమైన ప్రధానాంశములలో, యెఫ్తా మరియు సంసోనుతోపాటు, చరిత్రలోని ఈ కాలములో ఇశ్రాయేలీయులకు నాయకులై యుండినవారి వ్యక్తిగత మరియు నైతిక వైఫల్యాలను గూర్చిన విశిష్టమైన విషయాలున్నాయి. వాస్తవానికి, మనము తరువాత పాఠములలో చూడబోతున్నట్టు, న్యాయాధిపతులు దేవుని ప్రజలను నడిపించుటకు తగినంత సామర్థ్యులై యుండలేదని రుజువు పరచడానికి ఈ వైఫల్యాలు ప్రముఖంగా ప్రకరించబడినవి.

అట్లయినను, పోల్చుకొన్నట్లయితే అల్పమైనవిగా కనబడు ప్రధానాంశములుగా, వారు విశ్వాసముతో దేవుని వైపు మళ్లినప్పుడు, యెఫ్తా మరియు సంసోను దేవుని శత్రువుల మీద కొన్ని విజయాలు సాధించారని న్యాయాధిపతుల పుస్తకం పేర్కొనదు. ఇందువలన, హెబ్రీ పత్రిక రచయిత తన సొంత ప్రశ్నలకు కావలసిన సమాధానములుగా వీరు సాధించిన నిశ్చయాత్మకమైన సాధింపులను ముఖ్యంగా పేర్కొనగలిగాడు. హెబ్రీ పత్రిక రచయిత న్యాయాధిపతుల గ్రంథానికి ప్రాతిపదికపూర్వకమైన అందుబాటును వర్తింపజేయుచుండినప్పటికిని, అతనికి ముఖ్యమైనవై యుండిన ప్రధానాంశములను ఉద్ఘాటిస్తూ. న్యాయాధిపతుల గ్రంథం యొక్క మూలగ్రంథ పాఠము పట్ల అతడు విశ్వసనీయమైనవాడుగా నిలిచియుంటూ, తనను తాను పాత నిబంధన ప్రామాణిక గ్రంథమునకు లోపరచుకొనుచుండెను.

పాత నిబంధన యొక్క సాధికార సందేశములను గూర్చిన ప్రాతిపదికపూర్వకమైన అందుబాటులు న్యాయసమ్మతమైనవని మనము తెలుసుకున్నాము, గనుక మన తలంపులన్నిటిని ముఖ్య విషయాల వైపు లేక, ప్రాతిపదికపూర్వకమైన విశ్లేషణ యొక్క ప్రధానాంశము వైపు మళ్లించుదాము.

## ప్రధాన విషయము

మనకు ఆసక్తికరమైయున్న ప్రధానాంశములు ఒక్కొక్కరి విషయంలో, సమయాన్నిబట్టి, స్థలాన్నిబట్టి, ఒక్కొక్క విధంగా ఉంటున్నాయి, గనుక పాత నిబంధనను గూర్చి వేర్వేరు ప్రాతిపదికపూర్వకమైన అందుబాటులు అనేకమున్నాయని మనము కనుగొన్నట్లయితే మనము ఆశ్చర్యపడనక్కర్లేదు. అదే సమయంలో, క్రైస్తవులు వారెదుర్కొను ప్రశ్నలకు అవసరమైయుండు సమాధానముల నిమిత్తము వారనుసరించు ధోరణులు కొన్నింటిని మనము గుర్తించవచ్చు. మనము మొట్టమొదట సిద్ధాంతముల ప్రాధాన్యత మీద; రెండవదిగా, ఉదాహరణములపై నున్న ఉద్ఘాటన మీద; మూడవదిగా, వ్యక్తిగత అవసరములను గూర్చిన దృష్టిని గూర్చి తెలుసుకొందాము.

### సిద్ధాంతములు

బహుశా ప్రాతిపదికపూర్వకమైన విశ్లేషణ ద్వారా పాత నిబంధన సమీపింపబడిన అత్యంత ప్రభావవంతమైన విధానము, క్రైస్తవ సిద్ధాంతముల యొక్క మద్దతు కొరకైనదై యుంటుంది. వేల కొలది సంవత్సరముల తరబడి, పాత నిబంధన, దేవశాస్త్ర పండితులు సిద్ధాంతములుగా ఏర్పాటుచేయగల దేవశాస్త్ర సంబంధమైన సత్యములకు ఒక మూలాధారమై యున్నట్టు పరిగణింపబడింది.

పద్ధతి ప్రకారమైన దేవశాస్త్రము యొక్క సాంప్రదాయికమైన వర్గముల నుండి ఉత్పన్నమయ్యే ప్రశ్నలడుగుట, పాతిపదిక విశ్లేషణను గూర్చిన చాలా ఫలప్రదమైన విధానమైయున్నది. ఉదాహరణకు, "దేవుని గుణశీలమును గూర్చి ఈ వాక్యభాగము ఏమి చెప్పుతున్నది?" "మానవ జాతి పరిస్థితి గూర్చి అదేమి చెప్పుతున్నది?" అని మనము ప్రశ్నించవచ్చు. "తీర్పు మరియు రక్షణ విషయమైన సిద్ధాంతము గూర్చి అదేమని చెప్పుతున్నది?" అని ప్రశ్నించవచ్చు. పాత నిబంధనలోని దాదాపు ప్రతి వాక్యభాగముతో లేవదీయుటకు ఈ విధమైన ఆందోళనలు న్యాయసమ్మతమైన ప్రశ్నలై యున్నవి ఎందుకనగా ఇవి లేఖనములలో విస్తృతంగా లేవదీయబడియున్నవి. కాని అవి ఎల్లప్పుడు మనము చదువుచుండు ఏదైన ప్రత్యేక వాక్యభాగములకు సంబంధించిన ముఖ్యమైన ఆందోళనలు కావనే వాస్తవము గూర్చి మనము ఎల్లప్పుడు జాగరూకులమై యుండాలి. అవి తరచుగా మనము సాంప్రదాయిక దేవశాస్త్రమును గూర్చి చేసే అధ్యయనము చేత పురికొల్పబడినవై మన సొంత ఆసక్తులలో నుండి తెలెత్తుతుంటాయి.

ఈ విధమైన ప్రాతిపదికపూర్వకమైన పాధాన్యత, సిద్ధాంతపరమైన స్థానములను సమర్థించడానికి, తరచుగా నిర్దిష్టమైన పాత నిబంధన వాక్యభాగములకు నిదర్శక మూలగ్రంథ పాఠముల, శీఘ్ర రిఫరెన్సుల రూపమును దాల్చుతుంది. దాదాపు పద్ధతి ప్రకారమైన దేవశాస్త్రమును గూర్చి, విశ్వాసపు ఒప్పుకోలును గూర్చి, లేక సిద్ధాంతపరమైన సాధికార ప్రకటనను గూర్చి మనము ఒక పుస్తకమును చదివే ప్రతిసారి, సిద్ధాంతపరమైన స్థానములకు మద్దతివ్వడానికి పేర్కొనబడిన అనేక పాత నిబంధన రిఫరెన్సులను మనము కనుగొంటాము. దురదృష్టవశాత్తు, కొన్ని పర్యాయములు నిదర్శక మూలగ్రంథ పాఠములు మద్దతివ్వాల్సిన సిద్ధాంతములు ఉల్లేఖించి పేర్కొనబడిన వచనములకు వాస్తవంగా అన్యమైనవై ఉంటాయి. మనముందుండు వచనాలు అవి మద్దతిచ్చు సిద్ధాంతంతో ఆచరణాత్మకముగా ఎటువంటి సంబంధమైనను లేనివైయున్నప్పుడు, సిద్ధాంతపరమైన స్థానము అజాగ్రత్తతో కూడినదిగా లేక నిజాయితీ లేనిదైయున్నట్టు కూడా అగుపిస్తుంది. వాస్తవానికి, కొందరు దేవశాస్త్ర పండితులు పాత నిబంధన మూల గ్రంథ పాఠముల పట్ల ఈ విధంగా చాలా అనాగరికమైన తీరులో వ్యవహరించారు, అందువలన మూల గ్రంథ పాఠమూలా అచ్చుదిద్దు ప్రక్రియను ఇతరులు మొత్తానికే నిరాకరించారు. కాని ఇట్టి దూషణలనుబట్టి మూలగ్రంథ పాఠముల అచ్చుదిద్దు ప్రక్రియను వదులుకొనడం జ్ఞానయుక్తమైన పద్ధతి కాదు. సువ్యవస్థితమైన మూలగ్రంథముల అచ్చుదిద్దు ప్రక్రియలు బైబిలు సంబంధమైన వాక్యభాగములలోని ప్రధానాంశములను ప్రస్తావించడానికి, ఈ ప్రధానాంశములు చదువబడు లేక అధ్యయనము చేయబడు వాక్యభాగములలో ప్రధానమైనవి కానప్పుడు సహితం, సాధారణంగా ప్రామాణికమైనవై మరియు సహాయకరమైన మార్గములై యుంటున్నవి.

### ఉదాహరణములు

ఉదాహరణలను గూర్చిన ఆందోళన, ప్రాతిపదికపూర్వకమైన విశ్లేషణ యొక్క మరొక సర్వసాధారణ రూపమైయున్నది. తరచుగా, మనము వారిని అనుకరించగల లేదా అనుకరించడానికి తృణీకరించగల ప్రసిద్ధ వ్యక్తుల కొరకు మనము పాత నిబంధనను చూస్తుంటాము.

దురదృష్టవశాత్తు, బైబిలు సంబంధమైన ప్రసిద్ధ వ్యక్తుల ఆలోచనలు, మాటలు మరియు చర్యలతో తప్పుడు విధానాలలో వ్యవహరించుట ద్వారా క్రైస్తవులు పాత నిబంధనను గూర్చిన ఈ వైఖరిని బహుగా

దూషించారు. వారు లేఖనముల విశాలమైన ఉపదేశమును మనస్సులో ఉంచుకొనననందువలన, వాస్తవానికి, కొందరు పాత నిబంధనలో ప్రసిద్ధ వ్యక్తులు చెప్పుకోదగినంత మార్గదర్శకమైనవారు కానప్పటికిని, వారిని క్రైస్తవులు మాదిరులుగా హెచ్చించుట తరచుగా జరుగుతున్నది. ఈ విధమైన ప్రాతిపదికపూర్వక విశ్లేషణను అనేక మంది పండితులు సహితం తృణీకరించునంత విస్తృతంగా ఈ దూషణ విస్తరించివోయింది. కాని ఇన్ని దూషణలున్నప్పటికిని, మాదిరులను గూర్చిన ప్రాతిపదికపూర్వకమైన ఆందోళన చాలా విలువైనదై యుంటుంది.

ఉదాహరణకు, 1 సమూ. 17వ అధ్యాయములో గల దావీదు గొల్యాతుల సుప్రసిద్ధమైన కథను గూర్చి ఒకసారి ఆలోచించండి. దావీదును ఒక మాదిరిగా బోధకులు ఎన్నో పర్యాయాలు పేర్కొంటారు. అతడు ధరించవలెనని సౌలు ఇచ్చుచుండిన యుద్ధోపకరణమును నిరాకరించి, దేవుని శక్తియందు నమ్మకముంచి, గొల్యాతును ఓడించినందుకు దావీదు పొగడబడుటను మనము తరచుగా వింటుంటాము. దావీదు వైఖరులు, మాటలు మరియు చర్యలు మనము దేవుని యందు విశ్వాసముంచి ఆయన నుండి సహితం విజయాన్ని పొందడానికి మార్గదర్శక మాదిరులుగా వ్యవహరింపబడతాయి.

విచారకరమైన విషయమేమంటే, ఈ వాక్యభాగము ఆధారంగా దావీదును మన విశ్వాసమునకు ఒక మాదిరిగా తీసికొనడం అసలు విషయానికి బొత్తిగా సంబంధంలేనిదై యున్నదని ఇటీవలి దశాబ్దములలో అనేక మంది భాషానువాదకులు నొక్కి చెప్పారు. ఇశ్రాయేలీయులకు రాజుగా సౌలు స్థానంలో దావీదును నియమించుటకుగాను దేవుడు దావీదును లేవదీయడం, ఈ కథ యొక్క ప్రాముఖ్యమైన ఇతివృత్తమై యున్నదనేది వాస్తవమే. కాని అదొక్కటే ఈ వాక్యభాగము యొక్క ప్రధానాంశమని అది ఏ విధంగాను ధ్వనించుట లేదు. దావీదు విశ్వాసం అతని విజయానికి సోపానమయ్యింది; ఇది ఈ కథను గూర్చిన కీలకమైన వివరమైయున్నది ఎందుకనగా దావీదును మరియు వంశమును దేవుడు నెలకొల్పాడని తెలియజెప్పుతున్న ఒక కారణాన్ని అది వివరించుచున్నది. కాబట్టి దావీదు విశ్వాసమును ఈ వాక్యభాగములోని ఒక అల్పమైన ప్రధానాంశముగా గుర్తించడం, మరియు అతని మాదిరిని అనుసరించడం యుక్తమే.

పాత నిబంధన అనుకరింపదగిన లేదా నిరాకరింపదగిన ఉదాహరణములతో నిండియున్నదనేది వాస్తవమైయున్నది. పాత నిబంధనలోని సాధికార, సవివరమైన ఉపదేశమును కనుగొనడానికి ఈ ఉదాహరణముల కొరకు వెదకడం ఒక న్యాయసమ్మతమైన విధానమైయున్నది.

### వ్యక్తిగత అవసరతలు

మూడవ స్థానంలో, మన వ్యక్తిగత పోరాటములు మరియు అవసరముల నుండి ఉత్పన్నమయ్యే ప్రశ్నలకు సమాధానముల వంటి, ఎక్కువగా వ్యక్తిగతమైయుండు ఇతర విషయాలలో మార్గదర్శకమును సంపాదించుకోడానికి పాత నిబంధన యొక్క ప్రాతిపదికపూర్వకమైన విశ్లేషణను క్రైస్తవులు ఉపయోగించుట పూర్తిగా న్యాయసమ్మతమైనదై యున్నది. ఒకరు మంచి తండ్రిగా లేక తల్లిగా ఉండుట ఎలా, పనులలో సఫలీకృతులమగుట ఎలా, దేవుని ఆరాధించుట ఎలా, వ్యక్తిగతమైన మరియు భావోద్రేకములకు సంబంధించిన పోరాటములతో వ్యవహరించడమెలా, మున్నగు పాత నిబంధనలోని అంశములకు



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

సంబంధించిన ప్రసంగాలు మనమందరము వినియున్నాము. పాత నిబంధనలోని వాక్యభాగములు, ఇటువంటి ప్రయోగాత్మకమైన ఆందోళనలను గూర్చి ఆలోచించినప్పుడు, తరచుగా ప్రధానాంశములను విశ్లేషించడం ద్వారా సరైన రీతిలో దృష్టింపబడతాయి.

ఉదాహరణకు, దావీదు ఒక తండ్రిగా విఫలుడైన విషయాలను పరిచారకులు తరచుగా విశ్లేషిస్తుంటారు. యాకోబు తన సతీమణి కోసం ప్రయాసపడిన 14 సంవత్సరముల శ్రమజీవితములో నుండి వారు కొన్ని నీతి నియమములను రాబట్టుతారు. ఆదివారం నాటి ఉదయకాల ఆరాధనను గూర్చిన అంశాలను సోదాహరణంగా చిత్రీకరించడానికి పాస్టర్లు మెల్కీసెదెకు మరియు అబ్రాహామును ఆదర్శంగా తీసుకొంటారు. ఆత్మసంబంధమైన క్రుంగుబాటు లక్షణాల కొరకు కర్మెలు పర్వతము యొద్ద ఏలీయా ఎదుర్కొనిన భావోద్రేకముతో కూడిన పోరాటములను వారు అధ్యయనం చేస్తుంటారు.

ప్రధానాంశమునకు సంబంధించిన విశ్లేషణ —పాత నిబంధనను ఒక అద్దముగా పరిగణించుట — ఎంతో విలువైనది గనుక మనము దానిని ఎన్నడును నిర్లక్ష్యము చేయకూడదు. పాత నిబంధన ప్రామాణిక గ్రంథం గూర్చి వివరణపూర్వకమైన సాధికార బోధనను కనుగొనాలని మనము చేయుచున్న ప్రయత్నంలో, దేవుడు తెలియజేయుచున్న ప్రతి ప్రధానాంశము పట్ల, అవి అల్పమైనవని తోచినప్పటికిని, మన ఆసక్తిని కేంద్రీకరించుటయే సరైన పద్ధతి.

ప్రధానాంశములకు సంబంధించిన విశ్లేషణ సహాయంతో, పాత నిబంధనను ఒక అద్దముగా పరిగణించడం ద్వారా సంబంధిత ప్రామాణిక గ్రంథమును గూర్చిన సాధికారమైన, వర్ణనాత్మకమైన బోధనలను మనము వివేచింపవచ్చునని మనము తెలుసుకున్నాము, గనుక ఇప్పుడు మనము మన రెండవ అంశాన్ని చూడవచ్చు: పాత నిబంధన ప్రామాణిక గ్రంథమును చరిత్రకు ఒక కిటికీగా పరిగణించుట.

## ప్రామాణిక గ్రంథం, ఒక కిటికీ

గతంలో చోటుచేసుకొనిన సంఘటనలకు సంబంధించిన ఏదైన ఒక పుస్తకమును మనము చదువునప్పుడు, అది వర్ణించే చారిత్రాత్మకమైన సంఘటనల వైపు మన ఆసక్తి మళ్లడం సహజమే. కొన్ని పర్యాయాలు, మనము మన సొంత జీవితాలను గూర్చి ఆలోచించాల్సివున్నదనే విషయాన్ని మరచిపోవుననంతగా ఆ చరిత్రలో నిమగ్నమైపోతాము మరియు దాని ధోరణి మరియు అది కళాత్మకంగా నివేదించు విధానము వంటివి, ఆ పుస్తకమును గూర్చిన అనేక కోణాలను సహితం మనము అలక్ష్యం చేస్తాము. వాటన్నిటిని తెలుసుకోడానికి బదులుగా, ఆ పుస్తకం వర్ణిస్తున్న రోజులలో విషయాలు, పరిస్థితులు ఎలా ఉండియుండవచ్చునోయని ఊహించుకొంటూ, అది గతమును తెలియజేయుచున్న ఒక కిటికీవంటిది అయ్యున్నట్టు మనము ఆ పుస్తకాన్ని చదువుతుంటాము.

అదే విధంగా, పాత నిబంధన ప్రామాణిక గ్రంథం ఎంతో కాలం క్రితం ఉనికికలిగి యుండిన లోకాన్ని వర్ణిస్తుంది. బైబిలులో గ్రంథస్థం చేయబడినట్టుగా, గతంలో చోటుచేసుకొనిన సంఘటనలను, రక్షణను గూర్చిన

చరిత్రను కనుగొనడానికి పాత నిబంధనను ఒక కిటికీగా ఉపయోగించడం ద్వారా క్రైస్తవులు దాని అధికారమునకు లోబడుటకు అనుసరిస్తున్న ఒక పద్ధతియై యున్నది. అది చరిత్రపై దాని దృష్టిని కేంద్రీకరిస్తున్నందు వలన, మనము పాత నిబంధన ప్రామాణిక గ్రంథమును సమీపిస్తున్న ఈ విధానమును, చారిత్రాత్మకమైన విశ్లేషణ అని పిలుద్దాము. ఈ ఉపగమనములో, మనము గతంలో చోటుచేసుకొనిన సంఘటనలను గూర్చి నేర్చుకొంటాము, వాటి ప్రాముఖ్యతను గూర్చి మననం చేస్తాము, మరియు ఈ చరిత్ర నేర్పిస్తున్న పాఠములను మన జీవితాలకు అన్వయించుకొంటాము.

ఎంతో కొంత మేరకు, విశ్వసనీయులైన క్రైస్తవులు పాత నిబంధన ప్రామాణిక గ్రంథము చరిత్రకు ఒక కిటికీయై యున్నట్టుగా ఎల్లప్పుడు పరిగణించారు. ఆదిమ సంఘంలో సహితం, ప్రధానాంశములకు సంబంధించిన విశ్లేషణ ప్రబలియుండినప్పుడు, పాత నిబంధన యొక్క చారిత్రాత్మక స్వభావం అలక్ష్యము చేయబడలేదు. కాని గత నాలుగు వందల సంవత్సరముల కాలములో, ముఖ్యంగా గత వంద సంవత్సరాల కాలంలో, అది దేవుడు తన ప్రజలతో వ్యవహరించిన చరిత్రను నివేదించుచున్నదను విషయం, పాత నిబంధన ప్రామాణిక గ్రంథం యొక్క ప్రధాన విశేషాంశములలో ఒకటై యుండినదనేది స్పష్టమయ్యింది. తత్ఫలితంగా, ఈ రోజులలో అనేక మంది క్రైస్తవులు వారి ఆసక్తి అంతటిని పాత నిబంధన ప్రస్తావించు చరిత్రపై కేంద్రీకరిస్తూ, పాత నిబంధన ప్రామాణిక గ్రంథమును చారిత్రాత్మకమైన విశ్లేషణతో ఉపగమిస్తున్నారని మనము తెలుసుకొనుచున్నాము.

పాత నిబంధన ప్రామాణిక గ్రంథం యొక్క చారిత్రాత్మకమైన విశ్లేషణను అన్వేషించడానికి, రెండు విషయాలను మనము చూద్దాము: మొదటిదిగా, చారిత్రాత్మక విశ్లేషణను గూర్చిన మూలాధారం, లేక సమర్థన; మరియు రెండవదిగా, చారిత్రాత్మక విశ్లేషణ దాని దృష్టిని కేంద్రీకరిస్తున్న ప్రధానాంశము. చరిత్రకు పాత నిబంధన ఒక కిటికీయై యున్నట్టు మనము న్యాయసమ్మతముగా ఉపగమించుటకు దోహదపడు మూలాధారాన్ని మొదట చూద్దాము.

## మూలాధారం

పాత నిబంధనకు సంబంధించిన చారిత్రాత్మకమైన విశ్లేషణను సమర్థించడానికి లెక్కలేనన్ని మార్గాలున్నాయి, కాని మనము మన చర్చను రెండు ఆలోచనలకు పరిమితం చేయాల్సిన అవసరమున్నది. ఒక ప్రక్క మనము పాత నిబంధనను చరిత్రకు ఒక కిటికీగా పరిగణించాలని లేఖనాల స్వభావమే మనలను ప్రోత్సహిస్తున్నది. మరొక ప్రక్క చారిత్రాత్మకమైన విశ్లేషణతో మనము పాత నిబంధనను యుక్తముగా సమీపింపవచ్చునని బైబిలు సంబంధమైన ఉదాహరణములు స్పష్టం చేస్తున్నాయి. చారిత్రాత్మక విశ్లేషణ నిమిత్తమైన మూలాధారమును లేఖనాల స్వభావం సమకూర్చు విధానములను గూర్చి మనము మొదట ఆలోచన చేద్దాము.

## లేఖనముల స్వభావము

యేసు మరియు ఆయన అపొస్తలులు చేసిన బోధలను అనుసరిస్తూ, పాత నిబంధన దేవుని చేత ప్రేరేపింపబడినదనియు, అది "దైవావేశము వలన కలిగినదై" యున్నదనియు క్రైస్తవులు ధృవీకరిస్తున్నారు. 2 తిమోతి 3:16లో వ్రాసిన ప్రఖ్యాతిగాంచిన మాటలు ఇలా ఉన్నాయి:

> **. . . దైవావేశమువలన కలిగిన ప్రతిలేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పు దిద్దుటకును, నీతియందు శిక్షచేయుటకును ప్రయోజనకరమై యున్నది (2 తిమోతి 3:16).**

ఈ పాఠములలో, పాత నిబంధనను గూర్చిన మన అధ్యయనమును లేఖనాలు దైవికమైన ఆరంభాలై ఉన్నాయనే ఒప్పింపుపై, అవి దైవావేశము వలన కలిగినవనే వాస్తవముపై, ఏదైన ఒక విషయం సత్యమని పాత నిబంధన చెప్పుతున్నదంటే, అది అక్షరాలా సత్యమైయున్నదను అర్థము నిచ్చుచున్నదను గ్రహింపుపై కట్టుకొందాము.

ఈ విషయాన్ని మనము ఈ విధంగా చెప్పుకొనవచ్చు — చరిత్రలో సంభవించిన విషయాలను గూర్చి పాత నిబంధన అనేక స్వాధికార ఆపేక్షలను కలిగియున్నది. మనము ఈ స్వాధికారఆపేక్షలను మరియు వాస్తవికమైన చారిత్రాత్మక వాస్తవాలతో వాటికిగల సంబంధములను పరిగణలోనికి తీసుకొనినప్పుడు, లేఖనాలు కలిగియున్న చరిత్ర సంబంధమైన ప్రతి స్వాధికార ఆపేక్ష వాస్తవికమైన చారిత్రాత్మక సంఘటనలతో సరిపడునని క్రీస్తు అనుచరులముగా మనము ధృవీకరిస్తాము. ఏదో ఒక సంఘటన సంభవించినదని పాత నిబంధన బోధించినప్పుడు, అది సూటిగా దేవుని అధికారముతోనే మాటలాడుచుండును, కాబట్టి అది అక్షరాలా సంభవించినదని మనము నిశ్చయపరులమై యుండవచ్చు. అట్లయినప్పటికిని, పాత నిబంధనకును వాస్తవికమైన చరిత్రకును మధ్య గల పొంతన యోగ్యమైనదై యుండాలని పాత నిబంధనతో సుపరిచితులైన ప్రతి ఒక్కరికి తెలుసు.

మొదటిదిగా, అది నివేదించు చరిత్ర విషయంలో పాత నిబంధన అత్యధికంగా ఏర్చితీర్చినదై యున్నదనే విషయాన్ని మనము ఎల్లప్పుడు మనస్సులో ఉంచుకోవాలి. అది పేర్కొను వాటి కంటె ఎన్నో ఎక్కువ విషయాలను విడిచిపెట్టుచున్నది. యేసు జీవితమును గూర్చిన సందర్భములో అపొస్తలుడైన యోహాను ఈ విషయాన్ని యోహాను 21:25లో చెప్పాడనే విషయాన్ని మీరు జ్ఞాపకానికి తెచ్చుకొనవచ్చు.

> **యేసు చేసిన కార్యములు ఇంకను అనేకములు కలవు. వాటిలో ప్రతిదానిని వివరించి వ్రాసినయెడల అట్లు వ్రాయబడిన గ్రంథములకు భూలోకమైనను చాలదని నాకు తోచుచున్నది (యోహాను 21:25).**

కేవలము ఒక్క వ్యక్తి జీవితమునకు సంబంధించిన ప్రతి విషయాన్ని నివేదించడానికి అవసరమగు గ్రంథాలకు ఈ భూలోకం సహితం చాలదనేది నిజమైనట్లయితే, అది వర్ణించుచున్న సహస్రాబ్ది కాలంలో

సంభవించిన అసంఖ్యాకమైన సంఘటనలను గూర్చిన విషయాలలో, యిసుమంత్రైన భాగాన్ని మాత్రమే పాత నిబంధన నివేదించుచున్నదనే విషయాన్ని మనము అర్థం చేసుకోవాలి.

రెండవ స్థానంలో, పాత నిబంధన యొక్క చరిత్ర సంబంధమైన విషయంలో అనేక ఆక్షేపణలుండినవని మనము అంగీకరించాలి. పాత నిబంధన యొక్క చరిత్ర సంబంధమైన స్వాధికార ఆపేక్షలకును చరిత్ర యొక్క వాస్తవాలకును మధ్య గల సంగతత్వమును అందరు అంగీకరించలేదు. కొన్ని పర్యాయాలు, కేవలము అపనమ్మకమును బట్టి లేఖనాలు మరియు చరిత్ర మధ్య గల పొందిక సందేహాత్మకంగా ప్రశ్నింపబడుతున్నది. ఎంతైనా, పాత నిబంధన యొక్క ప్రామాణిక గ్రంథం లౌకికమైన చరిత్ర కాదు; చరిత్రను గూర్చిన పాత నిబంధన దృక్పథంలో దేవుడు మరియు సహజాతీతమైన శక్తులు ప్రధాన పాత్ర వహించుచున్నవి. కాబట్టి, పాత నిబంధన వాస్తవమైన చరిత్రతో సంబంధం గలదైయున్నదని నమ్మడం కష్టంగా ఉన్నదని అవిశ్వాసులు తరచుగా కనుగొంటారు. సహజంగానే, తారతమ్యమునుబట్టి చూస్తే, పాత నిబంధన వర్ణించుచున్న సహజాతీయమైన లోకంలో నమ్మకముంచడానికి క్రీస్తు అనుచరులు ఎటువంటి సమస్యనైనను ఎదుర్కొనాల్సిన అవసరం లేదు.

అదే సమయంలో, పాత నిబంధన యొక్క చారిత్రాత్మకమైన విశ్వసనీయతను గూర్చిన కొన్ని ఆక్షేపణలు విశ్వాసులను సహితం సవాలు చేస్తుంటాయి, ఎందుకనగా అవి వేదాంతవేత్తలు వెలికి తీసిన నిదర్శనములలో నుండి వచ్చినవై యున్నవి. పాత నిబంధన యొక్క చారిత్రాత్మకమైన విశ్వసనీయత అసత్యమని వారి నమ్మకము రుజువుచేస్తున్నదని గౌరవనీయులైన అనేకమంది పురావస్తు శాస్త్రవేత్తలు, భూగర్భశాస్త్రవేత్తలు, మరియు ఇతర విజ్ఞానశాస్త్రజ్ఞులు వారి సమాచారములో సూచించారు. సృష్టి క్రమము మరియు నోవహు దినములనాటి జలప్రళయమును గూర్చి భూగర్భశాస్త్రవేత్తలు ప్రశ్నలు లేవదీస్తున్నారు. వాగ్దాన దేశము జయింపబడిన తేదీ మరియు దాని రీతిని మరియు ఇశ్రాయేలు మరియు యూదా దేశముల నేలిన రాజుల తేదీలను, మరియు పాత నిబంధనలో పేర్కొనబడిన యుద్ధముల మరియు ఇతర సంఘటనల యొక్క పర్యవసానములను గూర్చి పురావస్తు శాస్త్రవేత్తలు ప్రశ్నిస్తున్నారు.

దురదృష్టవశాత్తు, పాత నిబంధన యొక్క చారిత్రాత్మకమైన విశ్వసనీయతను క్రైస్తవులు ఒప్పుకొనకుండవలెనని విజ్ఞానశాస్త్ర సంబంధమైన ఈ తర్కములు కొన్ని పర్యాయాలు వారిని కూడా ఋజ్జగిస్తుంటాయి. వాస్తవానికి, పాత నిబంధనలో చోటుచేసుకొనిన ప్రధాన సంఘటనలలో కొన్ని మాత్రమే వాస్తవంగా అవి నివేదింపబడినట్టు చోటుచేసుకొన్నాయని సద్భావముగల వేదాంతశాస్త్రవేత్తలు ధృవీకరించడము మనము ఈనాడు తరచుగా వింటుంటాము. కొన్ని పర్యాయాలు వారు పాత నిబంధన చరిత్రను గూర్చి ఆ యా కాలములో ఆ యా స్థలములో చోటుచేసుకొనిన వాస్తవ సంఘటనలుగా కాదు, కాని "రక్షణ చరిత్ర" లేదా "విమోచన చరిత్ర"యని మాట్లాడుతుంటారు, ఇవి సంభవించాయని ప్రాచీనమైన ఇశ్రాయేలీయులు నమ్మారు మరియు సంభవించియుండకపోవచ్చునని ఆడంబరపూర్వకమైన అధునాతన ప్రజలు అనుకొనుచున్న విషయాలైయున్నవి. ఈ వేదాంతశాస్త్రవేత్తలకు సంబంధించినంత వరకు, దాని దేవశాస్త్ర సంబంధమైన మరియు నైతిక సూత్రముల విషయంలో పాత నిబంధన సంపూర్ణంగా విశ్వసనీయమైనదై యున్నది. అయితే, సహజంగానే, పాత నిబంధన యొక్క దేవశాస్త్రము మరియు నీతి బోధలు, దాని స్వాధికార చారిత్రాత్మక ఆపేక్షల నుండి వేరుచేయబడుటకు విడదీయరానంతగా ముడిపడినవై

యున్నవి. పాత నిబంధనలో నుండి చారిత్రాత్మకమైన విశ్వసనీయతను తొలగించడం, దేవశాస్త్ర సంబంధమైన మరియు నీతి విషయకమైన విశ్వసనీయతను కూడా వినాశనము చేయడమే అవుతుంది.

ఈ అర్హతలతో పాటు, పాత నిబంధన మరియు చరిత్రకు మధ్య గల సంబంధమును ఎల్లప్పుడు మనము అనుకున్నంత సులభంగా చూడలేమని కూడా మనము అంగీకరించవలెను. ఎందుకని? పాత నిబంధన యొక్క చారిత్రాత్మకమైన విశ్వసనీయతను ఏ విధమైన విషయాలు మసకబారజేయుచున్నవి? పాత నిబంధన కొన్ని పర్యాయాలు చారిత్రాత్మకమైన సమాచారమునకు సంబంధించిన ఇతర మూలాధారములతో ఉద్రిక్త పరిస్థితిలో పడిపోవుటకు కనీసం మూడు కారణాలున్నాయి. మొదటిదిగా, కొన్ని పర్యాయాలు విజ్ఞానశాస్త్రవేత్తలు వారి స్వాధికార ఆపేక్షలకు మద్దతునిచ్చి రుజువులను అపార్థం చేసుకొంటారు. మనము పురావస్తు శాస్త్రము మరియు ఇతర విజ్ఞానశాస్త్రములకు విలువనిచ్చుచున్నట్టే, విజ్ఞానశాస్త్రవేత్తలు పొరపాట్లు చేస్తుంటారనేది విదితమైయుండాలి. వారి తుది అభిప్రాయలు ఎల్లప్పుడు తదనంతర నిదర్శనముల చేత చేయబడు దిద్దుబాటునకు లోనగునవై యున్నవి. ఉదాహరణకు, రెండు వందల సంవత్సరాల క్రితం, పాత నిబంధన హిత్తీయులను గూర్చి ప్రస్తావించిన సందర్భంలో అది పొరపాటు చేస్తున్నదని అనేక మంది ప్రవీణులైన పండితులు పట్టుబట్టారు. అయితే గతించిన శాతబ్దంలో పురావస్తు శాస్త్రజ్ఞులు హిత్తీయుల సంస్కృతిని కనుగొన్నారు. వాస్తవానికి, హిత్తీయుల అనేక రచనలు పాత నిబంధనకు సంబంధించిన అధ్యయనముల లోతుల్లోనికి చాలా ఫలప్రదమైన పరిజ్ఞానములను సమకూర్చాయి. చాలా వరకు అదే విధంగా, ఇశ్రాయేలీయుల నిర్గమము మరియు విజయమును గూర్చిన క్రీ.పూ. 1400 తేదీ, పాత నిబంధన యొక్క తేదీ అనేది ఒక శతాబ్దం క్రితం పరిష్కరింపబడిన అభిప్రాయం, చాలా శీఘ్రాభిప్రాయమై యుండినది. ఏదేమైనా, ఇటీవలి సంవత్సరములలో, పురావస్తుశాస్త్ర సంబంధమైన సమాచారం మరొక పర్యాయం మదింపు కట్టబడింది, గనుక అవిశ్వాసుల చేత సహితం, బైబిలు సంబంధమైన చిత్తరువు పక్షముగా బలమైన తర్కములు బయలుదేరాయి. పాత నిబంధన, విజ్ఞానశాస్త్ర సంబంధమైన అభిప్రాయంతో సంబంధము లేనిదైనప్పుడు విజ్ఞానశాస్త్రజ్ఞులు సామాన్యంగా సరైనవారు కాదని ఇవి మరియు ఇంకా లెక్కలేనన్ని ఇతర ఉదాహరణములు రుజువుచేస్తున్నాయి.

రెండవదిగా, కొన్ని పర్యాయాలు పాత నిబంధనను మనము అపార్థం చేసుకొనుట వలన బైబిలు సంబంధమైన రికార్డునకును చరిత్రకును మధ్య తేటగానున్న అసమంజసత్వములు తలెత్తును. 17వ శతాబ్దము ఆరంభ దినాలలో గలీలియో మరియు సంఘ అధికారుల మధ్య కొనసాగుచునుండిన పోరాటం, ఇటువంటి పరిస్థితికి ఉత్తమ శ్రేణికి చెందిన ఉదాహరణమైయున్నది. భూమి, సూర్యుని చుట్టూర పరిభ్రమించుచున్నదని గలీలియో తర్కించాడు, అయితే సూర్యుడు భూమి చుట్టూర పరిభ్రమించుచున్నాడని సంఘం తర్కించినది. ఈ వివాదములోని ఎక్కువ శాతం యెహోషువ 10:13 చుట్టూర కేంద్రీకృతమై యుండినది మరియు అక్కడ ఇలా వ్రాయబడియున్నది:

> సూర్యుడు ఆకాశమధ్యమున నిలిచి యించు మించు ఒక నా డెల్ల అస్తమింప త్వరపడలేదు (యెహోషువ 10:13).



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

శతాబ్దాల తరబడి, సూర్యుడు భూమి చుట్టూ పరిభ్రమించడం కొంత సేపు అక్షరాలా ఆగిపోయింది, గనుక సౌర వ్యవస్థ క్రమవిరుద్ధమైనదై యుండుట సాధ్యమని ఈ వచనం బోధిస్తున్నదని సంఘం విశ్వసించింది. ఏదేమైనా, ఈనాడు విజ్ఞానశాస్త్ర సంబంధమైన పరిశోధన పగలు మరియు రాత్రి భూమి తన అక్షముపై తాను పరిభ్రమించుట వలన కలుగుచున్నవని ఎంతో నిశ్చయతతో స్థిరీకరించినది. తత్ఫలితంగా, ఆధునిక క్రైస్తవులలో అనేకులు యెహోషువ 10:13ను వారి చరిత్ర సంబంధమైన పూర్వీకుల నుండి భిన్నంగా అర్థం చేసుకొంటున్నారు. యెహోషువ విషయంలో పగటి వెలుగు అద్భుతకరమైన రీతిగా విస్తరించినదనే విషయం మనకు తెలుసు, కాని సూర్యుడు నిలిచిపోవుట వంటి, విషయాలు యెహోషువ ఈ భూమి మీద నిలిచియుండిన స్థానమునకు సాన్వయమైన విధంగా అగపడుట మాత్రమే అయ్యుండినదని కూడా మనకు తెలుసు. గనుక మనమిప్పుడు ఈ వచనము మరియు దాని వంటి ఇతర వచనాలను, “సూర్యోదయము” మరియు “సూర్యాస్తమయము”ను గూర్చి అధునాతన లోకంలో మనము ఇప్పటికిని చెప్పుకొను సహజాతీయమైన విధంగా సాధారణమైన, దృగ్విషయశాస్త్ర సంబంధమైన భాషగా పరిగణించవచ్చు. సౌర వ్యవస్థ కొరకైన విజ్ఞాన శాస్త్రసంబంధమైన నిదర్శన బలము, మనము పాత నిబంధన యొక్క చారిత్రాత్మకమైన విశ్వసనీయతను తృణీకరించునట్లు చేయలేదు గాని మనము పాత నిబంధనను గూర్చిన మన వ్యాఖ్యానమును సరిదిద్దుకొనడానికి అది మనకు సహాయపడింది.

మూడవదిగా, కొన్ని పర్యాయాలు పాత నిబంధనను గూర్చిన విజ్ఞాన శాస్త్రసంబంధమైన అభిప్రాయము మరియు మన వ్యాఖ్యానము పొరబడుతుంటాయి. విజ్ఞానశాస్త్రవేత్తలు మరియు బైబిలు సంబంధమైన అనువాదకులు పొరపాటు చేయడానికి ఉన్ముఖులై యున్నారని మనము తెలుసు, కాబట్టి ఈ వివాదమునకు సంబంధించిన ఇరుపక్షములవారు పొరబడ్డారని మరి ఎక్కువైన పరిశోధన తెలుపవచ్చు, గనుక మనము దీనిని నిర్మొహమాటంగా అంగీకరించడానికి సిద్ధపడాలి. విజ్ఞానశాస్త్రములోను మరియు పాత నిబంధనతోను చేపట్టబడు జాగ్రత్తతో కూడిన పని, పాత నిబంధన వాస్తవంగా చరిత్ర సంబంధమైన వాస్తవముతో సంబంధంగలదై యున్నదని ఒకానొక దినాన రుజువు చేయవచ్చు.

వాస్తవికమైన చరిత్రకును, పాత నిబంధనకును మధ్య గల స్పష్టమైన కొన్ని అసంగతమైన విషయాలు ఎన్నటికి పరిష్కరింపబడకపోవచ్చుననే విషయాన్ని మనము ఎల్లప్పుడు మనస్సులో ఉంచుకొనవలెను. మానవాళి యొక్క పాపము మరియు పరిమితులు కడపటి తీర్మానములను తరచుగా దుర్లభము చేస్తుంటాయి. అధ్యయన సంబంధమైన ప్రతి శాస్త్రం పాత నిబంధన యొక్క చారిత్రాత్మకమైన విశ్వసనీయతలో గల మన నమ్మకానికి నూతన సవాళ్లను నివేదిస్తూనే ఉంటుంది, గనుక మనము వాటన్నిటిని పరిష్కరిస్తామని ఆశించరాదు. దక్షతగల విజ్ఞానశాస్త్రవేత్తల మధ్య పరిష్కారము లేదేమో అన్నట్టు కనబడు లెక్కలేనన్ని విభిన్న అసమ్మతములున్నాయి, పాత నిబంధనను గూర్చిన వ్యాఖ్యానము విషయములో కూడా ఇది వాస్తవమైయున్నది. మనము తరచుగా కొంత మేరకు అర్థం చేసుకొనవచ్చు, మరియు సాధ్యమయ్యే కొన్ని పరిష్కారములను కూడా తెలియజేయవచ్చు, కాని ప్రశ్నార్థకమైన సకల సమస్యలు తొలగింపబడిన స్థాయికి చేరుకొనకపోవచ్చు.

పాత నిబంధనకును, విజ్ఞానశాస్త్రవేత్తలకును మధ్య ఎటువంటి ఉద్రిక్తతలు తలెత్తాయనే దానితో నిమిత్తము లేకుండా, సమ్మకమైన క్రీస్తు అనుచరులు లేఖనములు గ్రంథస్థం చేయబడుటకు

అనుగ్రహింపబడిన ప్రేరేపణ పాత నిబంధన యొక్క చారిత్రాత్మకమైన అధికారమును స్థిరీకరించుచున్నదనే తుది అభిప్రాయమునకు రావలెను, మరియు లేఖనాల చారిత్రాత్మక విశ్వసనీయతలో గల ఇట్టి నమ్మకము యొక్క ఫలితంగా, మనము పాత నిబంధన చరిత్రకు ఒక సాధికారయుక్తమైన ద్వారమైయున్నట్టు మనము దానిని యుక్తముగాను క్షుణ్ణంగాను సమీపించవచ్చు.

లేఖనముల స్వభావము చేత పాత నిబంధన యొక్క చరిత్ర సంబంధమైన విశ్లేషణకు ఎలాంటి మద్దత్తు లభిస్తున్నదో తెలుసుకున్నాము, గనుక ఇప్పుడు ఈ దృష్టికోణమునకు గల రెండవ పునాదిని గూర్చి తెలుసుకుందాము: బైబిలు సంబంధమైన ఉదాహరణములు.

## బైబిలు సంబంధమైన ఉదాహరణములు

పాత నిబంధన మరియు క్రొత్త నిబంధన లేఖనముల యందంతటను, పాత నిబంధన యొక్క చారిత్రాత్మక ప్రామాణికతను బైబిలు సంబంధమైన రచయితలు ప్రశ్నించిన సందర్భము ఒక్కటైనను లేదు. దృష్టాంతము కొరకు, మనము మంచి ప్రభావమును కనుపరచెడురెండు వాక్యభాగములను మాత్రం పేర్కొందాము.

మొదట, పాత నిబంధన యొక్క చారిత్రిక ప్రామాణికత్వంపై దినవృత్తాంతముల గ్రంథకర్త తాను గ్రంథస్థంచేసిన వంశావళులపై ఆధారపడిన విధానమును ఆలోచన చేద్దాము. 1 దిన. 1:1-4లో, అతడు రచించిన వంశావళులను ఈ విధంగా మొదలుపెడుతున్నాడు:

> ఆదాము షేతు ఎనోషు కేయినాను మహలలేలు యెరెదు హనోకు మెతూషెల లెమెకు నోవహు. నోవహుకుమారులు: షేము హాము యాపెతు (1 దిన. 1:1-4).

ఆధునిక క్రైస్తవుల కొరకు, దినవృత్తాంతముల గ్రంథ రచయిత ఇచ్చట ప్రశంసాయోగ్యమైన పని చేశాడు. అతడు ఆదికాండములోని మొదటి ఐదు అధ్యాయాలను తీసుకొని వాటిని చారిత్రాత్మకంగా ఆధారపడదగినవాటివలె ప్రయోగించుకొన్నాడు. అతడు ఆదికాండములోని ప్రారంభ అధ్యాయం నుండి పదమూడు మందిని పేర్కొన్నాడు. ఈ పదముగ్గురును గూర్చిన బైబిలు సంబంధమైన నివేదిక పౌరాణికమైనదై లేదా కాల్పనికమైనదై యున్నట్టు ఆధునిక విశ్వాసులలో చాలా మంది వ్యవహరిస్తారు. కాని దినవృత్తాంతముల రచయిత ఆదికాండములోని ఆరంభ అధ్యాయములలోగల చారిత్రాత్మకమైన విశ్వసనీయతలో గల సంపూర్ణ నమ్మకమును మన ముందుంచాడు. అతడు పాత నిబంధనలోని ఇతర అనేక పుస్తకముల వలెనే ఆదికాండమును చరిత్రకు ఒక సాధికారమైన ద్వారముగా ఉపయోగించుకొన్నాడు.

అదే విధంగా, అపొ. 7వ అధ్యాయంలో రచింపబడిన స్తెఫను యొక్క ప్రసంగమును లూకా మనముందుంచుతున్న ఉదాహరణమును గూర్చి యోచించండి. పాత నిబంధనలోని నానా విధములైన వాక్య భాగములను ఉపయోగించుకొంటూ అబ్రాహాము, ఇస్సాకు, యాకోబు, యోసేపు, మోషే, అహరోను, యెహోషువ, దావీదు మరియు సొలొమోను, మున్నగు వారిని గూర్చి మాటలాడుచు, వారు చారిత్రాత్మకమైన వ్యక్తులై యుండిరని స్తెఫను తెలియజేయుచు, వారిని గూర్చి పాత నిబంధనలో వ్రాయబడిన వివరములన్నియు వాస్తవికమైనవని ధృవీకరించాడు. స్తెఫనుకు సంబంధించినంత వరకు, పాత నిబంధనలో



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

నివేదింపబడిన చరిత్ర యథార్థమైనదై యున్నది, గనుక చారిత్రాత్మకమైన నివేదిక అతడు తన తోటి యూదులు మారుమనస్సు నొంది క్రీస్తునందు విశ్వాసముంచవలెనని పిలుపునియ్యడానికి ఒక మూలాధారంగా ప్రయోజనపడింది.

బైబిలు గ్రంథకర్తలు మరియు వ్యక్తులు పదే పదే పాత నిబంధన యొక్క చారిత్రాత్మక స్వాధికార ఆపేక్షలకును మరియు వాస్తవికమైన చారిత్రాత్మక వాస్తవములకును మధ్య నున్న సంబంధంలో గల వారి నమ్మకమును ప్రదర్శించారు. చరిత్రకు పాత నిబంధన ఒక ద్వారమై యున్నట్టు వారు పరిగణిస్తూ, ఆ చరిత్రలో నుండి వారి కాలముల కొరకు దేవశాస్త్ర సంబంధమైన నిశ్చిత సిద్ధాంతములను రాబట్టుకొన్నారు మరియు వారి మాదిరులను అనుసరిస్తూ, ఈనాడు మనము కూడా అదే చేయాలి.

## ప్రధాన విషయము

పాత నిబంధన ప్రామాణిక గ్రంథమును మనము చరిత్రకు సాధికార ద్వారముగా సమీపించడానికి న్యాయసమ్మతమైన మూలాధారం ఉన్నదనే విషయాన్ని మనము నేర్చుకొన్నాము, గనుక ఇప్పుడు మన ఆసక్తిని రెండవ అంశముపై కేంద్రీకరించుదాము: చారిత్రాత్మక విశ్లేషణ యొక్క ప్రధానాంశమేమై యున్నది? పాత నిబంధన ప్రామాణిక గ్రంథము పట్ల ఈ పద్ధతి యొక్క లక్ష్యమేమైయున్నది?

గత శతాబ్దంలో చారిత్రాత్మక విశ్లేషణ సంబంధమైన ఒక వాడుక “బైబిలు సంబంధమైన దేవశాస్త్రము” అనే శీర్షికన ఎక్కువ ప్రజాదరణ పొందినది. ఇది ఈ దినములను లేఖనముల కొరకైన అనేక విభిన్న అందుబాటులుగా సూచించుచున్న ఒక విపులమైన పదమై యున్నది. అయితే అత్యధిక ప్రభావంగల బైబిలు సంబంధమైన దేవశాస్త్ర వాడుకలలో ఒకటి, రెండు ప్రాథమికమైన మెట్లపై దృష్టిని కేంద్రీకరించుటయై యున్నదని వర్ణింపబడవచ్చు: మొదటిది, పాత నిబంధనలోని ఒకానొక కాలమును ఒక మూల ప్రమాణాంకముగాచూస్తూ, ఒక “సమకాలీనమైన తక్షణ ఛాయాపటమును” సృష్టించుట; మరియు రెండవది, కాలము దొర్లిపోయిన కొలది చోటుచేసుకొనిన సంఘటనల మధ్య గల సంబంధములను చూస్తూ, ఒక “భిన్న కాలిక జాడ”ను తీయడం. సహజంగానే, ఈ రెండు పర్వములు ఒకదానితో మరొకటి సంబంధంగలవై యున్నవి గనుక అవి లెక్కలేనన్ని విధాలుగా కలిసి పనిచేయుచున్నవి. బైబిలు దేవశాస్త్ర పండితులు తెరిపిలేకుండా వీటి మధ్య అటూ ఇటూ వెళ్తుంటారు. కాని మనము ఒక్కొక్క దానిని వేరు వేరుగా పరిశీలించడము మన ఉద్దేశము నెరవేరుటకు తోడ్పడుతుంది. సమకాలీనమైన తక్షణ ఛాయాపటమును సృష్టించుటకు సంబంధించిన ప్రక్రియను మొదట చూద్దాము.

### సమకాలీనమైన తక్షణ ఛాయాపటము

సమకాలీనమైన పర్వములో, బైబిలు దేవశాస్త్ర పండితులు పాత నిబంధనను కాల వ్యవధులుగా విభజించి, ఆ యా కాలవ్యవధులను గూర్చి లేఖనములేమని సెలవిచ్చుచున్నాయో అన్వేషిస్తున్నారు. వారు తమ దృష్టిని బైబిలు సంబంధమైన చరిత్రను గూర్చిన ఒక భాగముపై కేంద్రీకరిస్తూ, ఆ కాలములో సంభవించిన సంఘటనలకు సంబంధించిన జటిలమైన సమూహారమును క్రోడీకరిస్తూ, వాటిని సమకాలీనమైన



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

మూలప్రమాణాంకముగా, కాలములో ఒక భాగముగా ఎంచుతున్నారు. పాత నిబంధన యొక్క దేవశాస్త్ర సంబంధమైన స్పష్టతను అనుసరిస్తూ, వారు తమ దృష్టిని సామాన్యంగా దేవుడు తన ప్రజలతో చేయు పరస్పర సంభాషణలు ఈ సంఘటనలు వర్ణించు విధానములపై కేంద్రీకరిస్తారు. తత్ఫలితంగా, పాత నిబంధనలోని ప్రతి ఒక్క శకమునకు సమకాలీనమైన తక్షణ ఛాయాపటము సృష్టింపబడుతుంది.

ఇక్కడ మనము కొంచెం జాగ్రత్తగా ఉండవలెను. ఇంతకు మునుపటి పాఠంలో మనము నేర్చుకొన్నట్టుగా, పాత నిబంధన చరిత్ర, సముద్రము దిశగా ప్రవచించుచునే యుండు నది వలె, ఏకధాటిగా కొనసాగుతూనే ఉంటుంది. దాని చరిత్ర పురోగమనశీలముగా ఏకీకృతము చేయబడింది, అది విలక్షణమైన విభాగములుగా విభజింపబడలేదు, కాని ఒక కొనసాగింపుగా దేవుని రాజ్యమునకు సంబంధించిన అత్యధికమైన అభివృద్ధుల వైపు ముందుకు కదిలివెళ్తూనే ఉంటుంది. కాబట్టి, పాత నిబంధనను నియమిత కాలములుగా విభజించడం కొంత మేరకు ఎల్లప్పుడు కృత్రిమమైనదవుతుంది. అది ఒక నది యొక్క పొడవును విలక్షణమైన విభాగములనుగా విభజించినట్టవుతుంది. ఒక నది ప్రవహిస్తూ వెళ్లుచుండు మార్గములో, అది ఆ యా చోట్ల, ఆ యా ప్రయోజనముల నిమిత్తమై విభజింపబడు విధంగానే, పాత నిబంధనను గూర్చిన సమకాలీన తక్షణ ఛాయాపటములను సృష్టించడానికి పాత నిబంధన చరిత్రను విభజించడంలో అనేక ప్రయోజనకరమైన మార్గాలున్నాయి.

వాస్తవానికి, పాత నిబంధనను యుగములుగా విభజించడానికి మనము ఉపయోగిస్తున్న ప్రాతిపాదిక, మనము సృష్టించే విభాగములను బహు గొప్పగా ప్రభావితం చేస్తున్నది. ఉదాహరణకు, ఈ పాఠముల పరంపరలోని ఇంతకు మునుపటి పాఠములలో, దేవుని రాజ్యము ఈ పుడమిపై అనుభవించిన అభివృద్ధులను గూర్చి మనము మన మనస్సులో ఉంచుకొనినప్పుడు, ప్రాచీన యుగము, ఇశ్రాయేలీయుల జాతీయ చరిత్ర యుగమును గూర్చి చెప్పుకొన్నాము. సహజంగానే, క్రొత్త నిబంధన కాలమును మనము పాత నిబంధనకు సంబంధించిన ఈ విభాగములకు చేర్చాము. ఈ విభాగములు దేవుని రాజ్యము యొక్క ప్రణాళికను గూర్చిన ప్రధాన పర్వములను వెలుగులోనికి తెచ్చాయి.

మనము మరొక పాఠంలో మన దృష్టిని నిబంధనలపై కేంద్రీకరించినప్పుడు, మనము సార్వత్రిక నిబంధనల యుగము, మరియు ఇశ్రాయేలుతో చేయబడిన నిబంధనల యుగమును గూర్చి మాట్లాడాము. ఇంకా, మనము క్రొత్త నిబంధనకు క్రొత్త ఒడంబడికను చేర్చాము. ఆ తరువాత, మనము సార్వత్రిక నిబంధనలను ఆదాము కాలములు, ఆరంభముల నిబంధన, మున్నగు ఉపభాగములుగా విభజించాము; మరియు నోవహు, సుస్థిరతను సూచించు నిబంధనగా విభజించాము. జాతీయ నిబంధనల కాలమును అబ్రాహాము కాలములు — వాగ్దాన నిబంధన, మోషే — ధర్మశాస్త్ర నిబంధన, దావీదు — రాజత్వముగల నిబంధన మున్నగు ఉపవిభాగములుగా విభజించాము. ఇంకా, ఎప్పటి వలెనే, ఆ తరువాత మనము క్రీస్తునందలి క్రొత్త ఒడంబడికను, నెరవేర్పు ఒడంబడికను చేర్చాము. దేవుడు తన రాజ్యమును నిర్వహించుటకుగాను నిబంధనలను ఎలా ఉపయోగించుకొన్నాడో తెలుసుకోడానికి ఈ విభాగములు మనకు సహాయకరంగా ఉండినవి.

పాత నిబంధనను సమకాలీనమైన కాలములలోనికి విభాగించడానికి గల మరొక మార్గం వెస్ట్ మినిస్టర్ కన్ఫెషన్ ఆఫ్ ఫెయిత్ యొక్క 7వ అధ్యాయంలో కనబడుతున్నది. మానవుడు పాపములో పడిపోక

మునుపు మరియు పడిపోయిన తరువాత కూడా దేవుడు మానవాళితో వ్యవహరించిన విధానములలోని ముఖ్య మార్పులను గూర్చిన ప్రాతిపదికలను అనుసరిస్తూ, విశ్వాసపుటొప్పుకోలు పాత నిబంధన చరిత్రను ఆదాము పాపము చేయక మునుపటి "ఒడంబడిక కార్యముల" కాలముగాను, మిగిలిన బైబిలు చరిత్రను ఇముడ్చు "కృపాసహితమైన ఒడంబడిక"గాను విభజించుచున్నది. ఆ తరువాత అది "ధర్మశాస్త్రము క్రింద" అని పిలువబడిన అనగా, పాత నిబంధన కాలములో అని అర్థమిచ్చు కాలమునకును, మరియు "సువార్త క్రింద" అని పిలువబడిన అనగా, క్రొత్త నిబంధన కాలములో అని అర్థమిచ్చు కాలమునకును గల మధ్యకాలములోని "కృపాసహితమైన ఒడంబడిక"లో గల ఒక ముఖ్య విభజనను గూర్చి తెలియజేయుచున్నది.

గతించిన శతాబ్దములో, విస్తృతంగా గౌరవింపబడినవాడు, దేవశాస్త్ర సంబంధమైన బైబిలు పండితుడునైన గీర్హార్డస్ వోస్, దేవుని ప్రత్యక్షతను గూర్చిన తీరు మరియు అంశములలో చోటుచేసుకొనిన ముఖ్యమైన మార్పుల యొక్క ప్రాతిపదికల ప్రకారం పాత నిబంధనను విభజించాడు. మానవ పతనమునకు ముందటిదైన "విమోచనకు పూర్వపు శకము"ను గూర్చి అతడు తెలియజెప్పాడు; మానవ పతనము తరువాత ఆదాము మరియు హవ్వలు ఏదెను తోటలో నుండి వెలివేయబడక ముందు యొక్క తొలి విమోచనా శకము; మానవ పతనము మొదలుకొని నోవహు దినములలో చోటుచేసుకొనిన జలప్రళయము వరకుగల కాలము; జలప్రళయము తరువాత కాలము మొదలుకొని మూలపురుషుల వరకు; మూల పురుషుల కాలము; మోషే కాలము; మరియు మోషే తరువాత ప్రవచన కాలము; అవును, అతడు క్రొత్త నిబంధనను గూర్చి కూడా మాట్లాడాడు. వోస్ ఈ విభజనలను అనుసరించాడు ఎందుకనగా దేవుని ప్రత్యక్షతను గూర్చిన రూపము మరియు అంశములలో చోటుచేసుకొనిన ముఖ్యమైన మార్పులు చరిత్రను ఒక యుగములో నుండి తరువాత యుగములోనికి నడిపించాయని అతడు నమ్మాడు.

కాలము యొక్క అవధి, ఒకసారి గుర్తింపబడినదంటే, ఆ కాలవ్యవధిలో దేవునిని మరియు ఆయన చిత్తమును బయలుపరచిన చరిత్ర సంబంధమైన సంఘటనల సమాహారముపై తన దృష్టిని కేంద్రీకరించడం దేవశాస్త్ర బైబిలు పండితుని బాధ్యత అవుతుంది. సహజంగానే, చరిత్ర సంబంధమైన ప్రతి కాలవ్యవధిలో సంభవించిన సంఘటనలన్నియు ఒకదానితో మరొకటి సంబంధంగలవై యుండినవి. కాని ఏదైన నియమిత కాలవ్యవధిలో, కొన్ని సంఘటనలు ఇతర సంఘటనల కంటె అతి ప్రధానమైన నిర్మాణాత్మకమైన పాత్రలు పోషిస్తాయి. దేవశాస్త్ర బైబిలు పండితులు ఆదర్శప్రాయంగా పాత నిబంధనలోని ప్రతి కాలవ్యవధిలోని ఎక్కువ నిర్మాణాత్మకమైన లేక ప్రధానమైన సంఘటనలపై తమ దృష్టిని కేంద్రీకరిస్తారు.

ఉదాహరణకు, దేవశాస్త్ర బైబిలు పండితులు తమ దృష్టిని పాత నిబంధన చరిత్రలోని ఏదైన ఒక భాగముపై, తరచుగా "వాగ్దాన కాలవ్యవధి," ఇశ్రాయేలీయుల మూలపురుషుల అనగా అబ్రాహాము, ఇస్సాకు మరియు యాకోబుల కాలవ్యవధి అని పిలువబడిన దానిపై కేంద్రీకరించవచ్చు. ఈ కాలములలో దేవుడు తనను తానే ప్రాథమికంగా ప్రత్యక్ష సంవాదం, దర్శనములు మరియు కలల ద్వారా బయలుపరచుకొన్నాడని వారు సామాన్యంగా శ్రద్ధతో గమనిస్తుంటారు. అబ్రాహాము, ఇస్సాకు మరియు యాకోబుల సంతానముపై కేంద్రీకృతం చేయబడిన నిర్దిష్ట జాతి ప్రాధాన్యతా దృష్టి అంతకంతకు తగ్గిపోవుచుండినదని వారు గుర్తిస్తారు. మూలపురుషులు అనేక బలిపీఠముల యొద్ద ఆరాధించారని వారు గమనిస్తారు. అత్యధిక సంతానమును

గూర్చి మూలపురుషులకు చేయబడిన వాగ్దానమును వారు వర్ణిస్తారు, మరియు మూలపురుషులకు వాగ్దానము చేయబడిన దేశము యొక్క ప్రాముఖ్యతను వారు గుర్తిస్తారు. ఈ విధమైన గమనికలు, ఆ కాలవ్యవధియందంతటను ప్రధాన పాత్రలను వహించు నిర్మాణాత్మకమైన సంఘటనలను గుర్తిస్తూ, మూలపురుషుల కాలవ్యవధిని మొత్తంగా విలక్షణమైన విధంగా గుర్తించడానికి చేయబడిన ప్రయత్నములైయున్నవి.

దేవశాస్త్ర బైబిలు పండితులు తమ దృష్టిని ధర్మశాస్త్ర కాలవ్యవధిపై, అనగా ఇశ్రాయేలీయులను వారి నిర్గమ కాలములో వాగ్దానము చేయబడిన దేశమును జయించు దిశగా నడిపించిన మోషే కాలముపై కూడా కేంద్రీకరించడానికి ఎంపిక చేసుకొనవచ్చు. ఈ కాలములలో, దేవుడు తనను తానే బహుముఖ విధానములలో ప్రత్యక్షపరచుకొన్నాడు, కాని ప్రాథమికంగా మోషే ధర్మశాస్త్రము ద్వారా బయలుపరచుకొన్నాడు. ఇశ్రాయేలుపై కేంద్రీకరింపబడి, ఇతోధికంగా కుంచించుకుపోతుండిన దృష్టి చివరకు జాతీయ ప్రాధాన్యతగా మారినది. గుడారము నిర్మింపబడింది మరియు అక్కడ ఆరాధన కేంద్రీకృతము చేయబడింది. ఇశ్రాయేలీయుల సంఖ్య ఇతోధికంగా పెరిగిపోవుచుండినది, గనుక ఇశ్రాయేలీయులు వాగ్దానము చేయబడిన దేశమును స్వాధీనపరచుకొనునట్లు దేవుడు వారిని నడిపించాడు. ఈ విధమైన సంఘటనలు మోషే నాటి కాలవ్యవధిని మొత్తంగా వర్ణించాయి గనుక బైబిలు సంబంధమైన చరిత్రలోని ఈ క్షణమును గూర్చిన ఒక తక్షణ ఛాయాచిత్రమును మనముందుంచుచున్నవి.

## భిన్న కాలిక జాడ

బైబిలు సంబంధమైన చరిత్రలోని నిర్దిష్టమైన కాలవ్యవధులను గూర్చిన సమకాలీన తక్షణ ఛాయాపటముతోపాటు, దేవశాస్త్ర సంబంధంగా ఉన్ముఖమైన చారిత్రాత్మక విశ్లేషణ సామాన్యంగా రెండవ పర్వమునకు, భిన్న కాలిక జాడ వైపు వెళ్తుంది. "భిన్న కాలికమైన" అనే పదజాలము సామాన్యంగా "కాలవ్యవధి గుండా" అని అర్థమిస్తుంది. కాబట్టి, భిన్న కాలికమైన జాడ దాని దృష్టిని బైబిలు సంబంధమైన సంఘటనలు కాలము గడిచిన కొలది, ఒక కాలవ్యవధి నుండి మరొక కాలవ్యవధితో, ఒకదానితో మరొకటి సంబంధం కల్పించుకొను విధానములపై కేంద్రీకరిస్తుంది.

భిన్న కాలికమైన జాడను ఈ విధంగా స్థిరీకరించు ప్రక్రియను మనము క్రోడీకరింపవచ్చు. ప్రతి ఒక్క కాలవ్యవధిలోని నిర్మాణాత్మకమైన సంఘటనలు గుర్తింపబడుచుండగా, దగ్గరి సంబంధంగల సంఘటనలు ప్రతి కాలవ్యవధిలో సంభవించాయని విదితమవుతుంది. ఈ సంఘటనలు ఒకదానితో మరొకటి వేర్వేరు హేతువులనుబట్టి సంబంధంగలవై యుండవచ్చు, కాని దేవశాస్త్ర బైబిలు పండితులు ఈ సంబంధములను గుర్తిస్తూ, తత్ఫలితంగా తలెత్తు సంఘటనల పరంపరలు ప్రతిబింబించు అభివృద్ధుల జాడను చరిత్రలోని ఒక కాలవ్యవధి మొదలుకొని తరువాత కాలవ్యవధి వరకు తీస్తారు. ప్రతి యుగములో సంభవించు సంఘటనల పోలికలు తరచుగా పాత నిబంధన అనుసరించిన సదిశరాశులను, నిర్దేశనములను లేదా బాటలను బయలుపరుస్తాయి. అవి దేవుని రాజ్యము యొక్క పురోగమనములోని పరిజ్ఞానములను సమకూర్చుతాయి.

భిన్న కాలికమైన జాడకు సంబంధించిన ఒక ఉదాహరణమును చూద్దాము. మనము మన అధ్యయనమును మూలపురుషులకు సంబంధించిన వాగ్దాన కాలవ్యవధితో సమకాలీనముగా

మొదలుపెట్టవచ్చు. మన లక్ష్యముల నిమిత్తము, కనాను దేశమును ఇచ్చెదనని దేవుడు అబ్రాహాముతో చేసిన వాగ్దానముపై మన దృష్టిని కేంద్రీకరించుదాము. ఆది. 15:18-21లో ఇలా వ్రాయబడియున్నది:

> ఆ దినమందే యెహోవా ఐగుప్తు నది మొదలుకొని గొప్ప నదియైన యూఫ్రటీసు నదివరకు ఈ దేశమును . . . నీ సంతానమున కిచ్చియున్నానని అబ్రాముతో నిబంధన చేసెను (ఆది. 15:18-21).

మనము మరొక చోట చూచినట్టుగా, ఈ సమయంలో దేవుడు అబ్రాహాము సంతానమునకు కనాను దేశమునిచ్చునని వాగ్దానం చేస్తున్నాడు, ఈ సంఘటన మూలపురుషుల కాలవ్యవధిలో చోటుచేసుకొనిన నిర్మాణాత్మకమైన సంఘటనల సమాహారమంతటికి అత్యంత ప్రాధాన్యమైనదైయున్నది.

అయితే దేవుడు మూలపురుషుల కాలవ్యవధిలో కనాను దేశమును గూర్చి చేసిన వాగ్దానమును గూర్చిన సంఘటనను అర్థం చేసుకొనడం మాత్రమే చాలదు. గతంలో చోటుచేసుకొనిన ఏ యే సంఘటనలు కనాను దేశమును స్వాధీనపరచుకొనుటకు సంబంధించిన ఈ వాగ్దానము యొక్క నేపథ్యాన్ని సృష్టిస్తున్నాయో, భవిష్యత్తులో చోటుచేసుకొనే సంఘటనలు దాని ప్రాముఖ్యతను ఎలా విశదపరుస్తాయో తెలుసుకోవాలని దేవశాస్త్ర బైబిలు పండితులు కూడా ఆశిస్తున్నారు. కాబట్టి, వారు ఈ సంఘటనకు సంబంధించిన తమ అవగాహనను అధికం చేసుకోడానికి భిన్న కాలిక అందుబాటు విధానాన్ని అవలంబిస్తున్నారు.

గతాన్ని జ్ఞాపకం చేసుకొంటూ ముందుకు వెళ్లినట్లయితే, మనము బైబిలు సంబంధమైన ఆదిమ కాలవ్యవధికి, ఆదాము మొదలుకొని నోవహు వరకు గల ప్రాచీన కాలవ్యవధికి మళ్లవచ్చు. మనము మరొక పాఠంలో నేర్చుకొనినట్టు, ఈ సమయంలో దేవుడు మొదట మానవజాతిని ఉపప్రతినిధులనుగా స్థాపించి వారు ఈ భూమి యందంతటిపై తమ పెత్తనమును చెలాయించవచ్చునని సెలవిచ్చాడు. ఆది. 1:7లో ఇలా వ్రాయబడియున్నది:

> దేవుడు వారిని ఆశీర్వ దించెను; ఎట్లనగా "మీరు ఫలించి అభివృద్ధిపొంది విస్తరించి భూమిని నిండించి దానిని లోపరచుకొనుడి; సముద్రపు చేపలను ఆకాశ పక్షులను భూమిమీద ప్రాకు ప్రతి జీవిని ఏలుడని దేవుడు వారితో చెప్పెను (ఆది. 1:28).

దేవుడు మొదట మానవాళిని సృజించి, వారిని ఆయన యొక్క ఉపప్రతినిధులనుగా భూమి మీద నియమించినప్పుడు, లోకంలో పాపము లేదు, గనుక లోపరచుకొనడం ఎటువంటి కష్టమైనను కలుగకుండా సాధ్యమయ్యే లక్ష్యమైయుండినది. కాని లోపరచుకొను ప్రక్రియ యంతటిని పాపము జటిలం చేసింది, గనుక మానవ ప్రయాసములన్నియు కష్టతరమయ్యాయి, అవి ఎందుకూ పనికిరానివయ్యాయి. ఆది. 3:17-19లో దేవుడే ఆదాముతో ఈ క్రింది మాటలు సెలవిస్తున్నాడు:

> . . . నీ నిమిత్తము నేల శపింపబడియున్నది; ప్రయాసముతోనే నీవు బ్రదుకు దినములన్నియు దాని పంట తిందువు. అది ముండ్ల తుప్పలను గచ్చపొదలను నీకు



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> మొలిపించును, పొలములోని పంట తిందువు. నీవు నేలకు తిరిగి చేరువరకు నీ ముఖపు చెమట కార్చి ఆహారము తిందువు; ఏలయనగా నేల నుండి నీవు తీయబడితివి; నీవు మన్నే గనుక తిరిగి మన్నైపోదువని చెప్పెను (ఆది. 3:17-19).

అట్లయినప్పటికిని, పాపములో పతనమైన తరువాత కూడా, భూమిని లోపరచుకొనడానికి మానవులు తమ ప్రయాసములను కొనసాగింపవలెనని దేవుడు ఆశించాడు. మానవజాతి యొక్క దుర్మార్గత ఇతోధికంగా అధికమగుచుండినప్పుడు ఈ లోకమును నోవహు దినములలోని జలప్రళయము చేత నాశనము చేయవలెనని దేవుని మనస్సు కదిలింపబడినప్పుడు కూడా, నమ్మకమైన స్త్రీపురుషుల ద్వారా తన రాజ్యమును ఈ లోకంలో స్థాపింపవలెనని దేవుడు తన ప్రణాళిక ప్రకారం పనులు చేశాడు. ఆదికాండము 9:1 ప్రకారం, జలప్రళయము ముగిసిన వెంటనే దేవుడు నోవహుతో ఈ క్రింది మాటలు పలుకుతున్నాడు:

> మీరు ఫలించి అభివృద్ధిపొంది భూమిని నింపుడి.

మానవుల పాపము వలన కష్టములు కలిగినప్పటికిని, దేవుడు ఆదియందే నియమించినట్టుగా, విమోచింపబడిన మానవాళి భూమిని లోపరచుకొని దానిని ఏలవలెనని దేవుడు ఆశించాడనే విషయాన్ని మనము ప్రాచీన రికార్డుల ద్వారా తెలుసుకొనగలము.

దేవుడు మన పితరులకు కనాను దేశమును గూర్చి ఇచ్చిన వాగ్దానము మానవాళి భూమిని ఏలవలసిందని ఇయ్యబడిన పిలుపు నెరవేరుటలో ఒక అడుగు ముందుకు వేసినట్లయ్యిందని అర్థంచేసుకోడానికి, ఈ నేపథ్యమును గూర్చిన జ్ఞానం మనకు సహాయకరంగా ఉంటుంది. ప్రాచీన కాలములయందు, దేవుడు తన స్వరూపమందు సృజింపబడిన మానవులు నిరర్థకత్వము మరియు పాపముతో నిండియున్న లోకమును ఏలుట ద్వారా ఆయన రాజ్యమును ఈ భూమి మీద కట్టవలెనని పిలుపునిచ్చాడు. ఈ ఏలుబడి దేవుడు అబ్రాహాము మరియు అతని సంతానము వాగ్దానము చేయబడిన కనాను దేశమును స్వాధీనపరచుకొనవలెనని దేవుడు పిలుపునిచ్చుటలో యింకా గట్టిగా వ్యక్తం చేయబడింది.

పితరుల కాలవ్యవధిలోని నెరవేర్పునకు సంబంధించిన పర్వము, అదే ఒక అంతము కాదు; మూలపురుషుల కియ్యబడిన కనాను దేశమును గూర్చిన వాగ్దానము భవిష్యత్తులోని ఇంకా గొప్పదైన నెరవేర్పు దిశగా వేయబడుచుండిన ముందడుగై యుండినది. ఆదికాండము 22:18లో దేవుడు అబ్రాహామునకు ఈ క్రింది వాగ్దానమిచ్చుచున్నాడు:

> భూలోకములోని జనములన్నియు నీ సంతానము వలన ఆశీర్వదింపబడును (ఆది. 22:18).

దేవుడు వాగ్దానము చేసినట్టే ఆయన వాగ్దాన దేశమును అబ్రాహామునకును అతని సంతానమునకును ఒక స్థానబలమును, కాలుమోపుటకు ప్రారంభ స్థలమునిచ్చాడనియు, గనుక ఇప్పుడు వారు అచ్చట నుండి భూలోకంలోని తమ కుటుంబములన్నిటిని విమోచన ఆశీర్వాదములనొందు దిశగా



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

నడిపిస్తూ, దేవుడు ఆదియందే మానవాళికి నియమించినట్టు దేవునికి గౌరవము కలుగజేయు ఏలుబడిని ఈ భూమియందంతటను కొనసాగించాల్సివున్నదనియు ఈ వచనం మనకు జ్ఞాపకం చేస్తున్నది.

ఈ హేతువునుబట్టియే, మనము నేర్చుకొనుచున్న మానవజాతి ఏలుబడిని గూర్చిన భిన్నకాలిక జాడ నిర్గమము మరియు విజయము యొక్క కాలవ్యవధి వైపుగా, మోషే మరియు అతని దాసుడైన యెహోషువ దినముల దిశగా ముందుకు కొనసాగవలసియున్నది. ఈ కాలవ్యవధిలో, దేవుడు ఇశ్రాయేలును వాగ్దానము చేయబడిన దేశంలో స్థాపించాడు, దానిని ఇశ్రాయేలు యొక్క జాతీయ మాతృభూమిగా స్థిరీకరించాడు. మన పితరులకు చేయబడిన వాగ్దానం దేవుడు ఇశ్రాయేలునకు విజయోత్సవంగా దేశమును ఇవ్వడం ద్వారా బలపరచబడింది. యెహోషువ 1:6లో దేవుడు యెహోషువతో ఇలా సెలవిస్తున్నాడు:

> నిన్ను విడువను నిన్ను ఎడబాయను, నిబ్బరముగలిగి ధైర్యముగా నుండుము. వారికిచ్చెదనని నేను వారి పితరులతో ప్రమాణము చేసిన యీ దేశమును నిశ్చయముగా నీవు ఈ ప్రజల స్వాధీనము చేసెదవు (యెహోషువ 1:6).

ఇశ్రాయేలు వాగ్దానము చేయబడిన దేశమును స్వాధీనము చేసికొనినప్పుడు, మానవజాతి ఏలుబడి చేయవలెనని చేయబడిన అసలు నియామకము, మరియు కనాను దేశమును గూర్చి అబ్రాహామునకు దేవుడిచ్చిన వాగ్దానము మరి ఎక్కువగా బలపరచబడినవి.

నిర్గమము చోటుచేసుకొనిన దినములలో వాగ్దానము చేయబడిన దేశమును తొలిసారి స్వాధీనము చేసుకొనుట మరియు జయించుట, రాజ్యము నేలుచుండిన ఒక రాజును మరియు దేవాలయమును ఇశ్రాయేలు కలిగియుండిన కాలవ్యవధిలో మరి ఎక్కువగా నెరవేరాయి. ఇశ్రాయేలు తన శత్రువులనోడించి వాగ్దాన దేశమును సంపాదించుకొని ఒక గొప్ప సామ్రాజ్యముగా అభివృద్ధి చెందిన సమయం ఇదే. దావీదు కుటుంబము చేత సమకూర్చబడిన వాగ్దాన దేశము యొక్క భద్రత, శత్రువునోడించి మొదటిసారి జయించుకొనిన దేశమును సుస్థిరపరచుచు అది విస్తరింపజేయబడుచుండిన దిశగా వేయబడిన మరొక ముందడుగయ్యింది. కాని ఈ కాలవ్యవధిలోని సామ్రాజ్య సంబంధమైన ఆదిమ వాస్తవికతలు, భవిష్యత్తులో ఒక దినము కొరకు, దావీదు కుటుంబము యొక్క నీతిమంతమైన ఏలుబడి భూమియందంతటను విస్తరించు దినము కొరకు ఎదురుచూచెను. దావీదు కుటుంబములో ఉండిన ఈ నిరీక్షణను గూర్చి మనము కీర్తనలు 72:8-17లో చదువగలము:

> సముద్రమునుండి సముద్రమువరకు యూఫ్రటీసునది మొదలుకొని భూదిగంతములవరకు అతడు రాజ్యము చేయును . . . రాజులందరు అతనికి నమస్కారము చేసెదరు. అన్యజనులందరు అతని సేవించెదరు . . . అతనినిబట్టి మనుష్యులు దీవింపబడుదురు అన్యజనులందరును అతడు ధన్యుడని చెప్పుకొందురు (కీర్తనలు 72:8-17).

దావీదు ఇంటివారు దేవుని యెడల నమ్మకమైనవారై యున్నారని రుజువుపరచుకొనుట, మరియు రాజ్యము భూమియందంతటను నమ్మకమైనవారి యొక్క విమోచనమును మరియు ఏలుబడిని ప్రవేశపెట్టుచు విస్తరించుట, రాజ్యము కొనసాగుచుండు కాలవ్యవధికి సంబంధించిన నిరీక్షణయై యుండినది.

విచారకరముగా, దావీదు ఇంటివారిని గూర్చిన ఇట్టి గొప్ప నిరీక్షణ దేశబహిష్కరణ కాలములో భయంకరమైన పతనమును ఎదుర్కొని పునరుద్ధరింపబడలేకపోయినది. నెరవేర్పు మరి ఎక్కువగా జరుగుచున్న సమయమై యుండుటకు బదులుగా, వాస్తవంగా అది ఓటమిపాలగుచుండిన సమయమై యుండినది. భూమి మీద దేవుని ప్రజల ఏలుబడికి ఈ కాలము భయంకరమైన ఎదురుదెబ్బ అయ్యింది. దేవుని ప్రజలకు విరోధంగా దేవుని తీర్పు వచ్చింది గనుక ఆయన ఉత్తర మరియు దక్షిణ రాజ్యములను వారి దేశములో నుండి వెలుపలికి పంపివేశాడు మరియు వారు దేశబహిష్కృతులయ్యారు. ఇంత కంటె ఎక్కువగా, ఈ కాలము ఓటమితో అంతమయ్యింది. దేవుడు తన కనికరము చొప్పున ఇశ్రాయేలీయులలో అనేకులను వాగ్దాన దేశమునకు మరలా తీసుకొని వచ్చాడు, ఆయన ప్రజలనేలు రాష్ట్ర పాలకునిగా దావీదు వంశస్థుడైన యెరుబ్బాబెలును లేవదీశాడు, అతనికి అన్యజనులపై గొప్ప గొప్ప విజయములను అనుగ్రహించాడు. హగ్గయి 2:7-9లో ఇలా వ్రాయబడియున్నది:

> నేను అన్యజనులనందరిని కదలింపగా అన్యజనులందరి యొక్క యిష్టవస్తువులు తేబడును; నేను ఈ మందిరమును మహిమతో నింపుదును; . . . ఈ కడవరి మందిరము యొక్క మహిమ మునుపటి మందిరముయొక్క మహిమను మించును . . . ఈ స్థలమందు నేను సమాధానము నిలుప ననుగ్రహించెదను (హగ్గయి 2:7-9)

ఇశ్రాయేలు నమ్మకంగా ఉండినట్లయితే, ఈ విజయం సాధింపబడేదే, విమోచన మరియు ఏలుబడిని గూర్చిన దీవెన లోకమందంతటను వ్యాపించుట మొదలయ్యేదే. కాని వాగ్దాన దేశంలో ప్రవేశించిన ఇశ్రాయేలీయులు పదే పదే దేవునికి విరోధంగా తిరుగుబాటు చేయుచుండిరి, అందువలన అనుగ్రహింపబడునని చెప్పిన ఆశీర్వాదములు అనుగ్రహింపబడలేదు, రాజ్యము ఎన్నటికిని విస్తరించలేదు. వాస్తవానికి, ఇశ్రాయేలును పునరుద్ధరించడం దిక్కుమాలిన ఓటమి అయ్యింది.

ఏలుబడి విషయమై ఆదామునకు మరియు నోవహునకు ఇయ్యబడిన పిలుపు, మూలపురుషులకు చేయబడిన వాగ్దానము, నిర్గమము తరువాత జాతీయ మాతృభూమిని స్థాపించడము, విజయములను చేకూర్చడము, ఏకరాజ్యాధిపత్య కాలములోని సఫలీకృతములు, మరియు వేగవంతమైన పునరుద్ధరణను గూర్చిన నిరీక్షణలు, అన్ని నిరర్థకమయ్యాయి. పాత నిబంధన ముగిసే సరికి, దేవుని రాజ్యము విస్తరించులాగున భూమియందంతటను నెలకొల్పబడవలెనను మానవాళి ఏలుబడికి సంబంధించిన లక్ష్యము ఛిన్నాభిన్నమయ్యింది.

సరిగ్గా ఈ సమయంలోనే క్రైస్తవ దేవశాస్త్ర బైబిలు పండితులు బైబిలు సంబంధమైన చరిత్ర యొక్క చిట్టచివరి దశ వైపు, క్రొత్త నిబంధనలోని చరిత్ర యొక్క చరమ దశ వైపు మళ్లుతున్నారు. బహిష్కరణ మరియు పునరుద్ధరణ విఫలమగుట వలన ఏర్పడిన వైఫల్యాలను తలకిందలు చేసి, విమోచింపబడినవారి



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఏలుబడి నెరవేర్పు ఈ భూమి మీద అమలుచేయబడుటకు దేవుడు క్రీస్తునందు తన చర్యను చేపట్టాడని క్రొత్త నిబంధన, విశ్వాసులకు అభయమిచ్చుచున్నది. బహిష్కరణ శాపమును కొట్టివేసి, ఆయనను అనుసరించువారు ఆయనతో కూడా భూమిని ఏలునట్లు స్వతంత్రమును మరియు పాప విమోచనమును కలుగజేయడానికి యేసు వచ్చాడు. యేసు తానే ప్రకటన 2:26లో ఇలా సెలవిస్తున్నాడు:

> జయించుచు అంతము వరకు నా క్రియలు జాగ్రత్తగా చేయువానికి జనుల మీద అధికారము ఇచ్చెదను (ప్రకటన 2:26).

చరిత్ర సంబంధమైన విశ్లేషణ మనకు ఎన్నో విషయాలను తెలియజెప్పుతున్నదనే విషయాన్ని చరిత్ర సంబంధమైన విశ్లేషణను గూర్చిన ఈ దృష్టాంతము స్పష్టం చేయాలి. పాత నిబంధన ఆయన మానవాళితో వ్యవహరించిన విధానములను గూర్చిన దేవుని అధికారపూర్వకమైన దస్తావేజైయున్నది. పాత నిబంధన గుండా దాని వెనుకనున్న చరిత్రను చూడడం ద్వారా, పాత నిబంధన ప్రామాణిక గ్రంథమును మన అధికారపూర్వకమైన, వర్ణనాత్మకమైన మార్గానిర్దేశనముగా అనుసరించడానికి మనము అనేక మార్గాలను కనుగొనవచ్చు.

పాత నిబంధన, ప్రాతిపదికపూర్వకమైన విశ్లేషణ ద్వారా ఒక అద్దముగాను, చరిత్ర సంబంధమైన విశ్లేషణ ద్వారా ఒక కిటికీగాను మనకు నేతృత్వమును ఇచ్చుచున్న విధానమును మనము తెలుసుకొన్నాము, గనుక ఇప్పుడు మన ఆసక్తిని పాత నిబంధన కొరకైన మూడవ రూపకాలంకారము వైపు మళ్లించుదాము.

## పటముగా ఉపయోగపడు ప్రామాణిక గ్రంథం

బహుశా, నీవు ఒక లలితకళాప్రదర్శనశాలను సందర్శించియుండవచ్చు, లేదా గొప్ప చిత్రకళా ఫోటోలను చూచియుండవచ్చు. ఒక గొప్ప చిత్రకళను జాగ్రత్తగా గమనించి చూడటం అద్భుతకరమైన అనుభవమవుతుంది, కాని కళాకారులు మరియు వారు చిత్రకళలు వేసినప్పటి కాలములను గూర్చి కొంత చదవడం కూడా ఒక గొప్ప సహాయకరమవుతుంది. చిత్రకళలను మనము మననం చేయవచ్చు, వారి కళానిపుణతలను చాటు లక్షణముల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించవచ్చు. అయితే కళాకారులు ఇతరులను గూర్చిన వారి దృక్పథములను మరియు అనుభూతులను వ్యక్తం చేయు తీరులను కూడా మనము వారు ఉపయోగించే రంగులలో, గీతలలో, నేత చిక్కదనంలో గమనించవచ్చు.

అదేవిధంగా చాలావరకు, మనము పాత నిబంధన ప్రామాణిక గ్రంథమును, సాహిత్య సంబంధమైన విశ్లేషణ అని మనము పిలుచుకొను ప్రక్రియ ద్వారా చిత్రింపబడిన ఒక పటముగా సమీపించవచ్చు. ఇట్టి పద్ధతిలో, పాత నిబంధన ప్రామాణిక గ్రంథమును మనము సాహిత్య సంబంధమైన పనులను గూర్చిన ఒక సంగ్రహముగా, ఎంతో నిపుణతతో కూర్చబడిన పుస్తకములుగా పరిగణిస్తాము. పాత నిబంధనలోని సాహిత్య



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

సంబంధమైన సృజనాత్మకతను మెచ్చుకోడానికి మనము నేర్చుకొంటాము, కాని పాత నిబంధన గ్రంథకర్తలు వారి దృక్పథములను వారి ఆదిమ శ్రోతలకు ఎంతో ప్రయాసముతో తెలియజెప్పిన విధానములను కూడా గ్రహించవలెనని మనము ప్రయత్నిస్తాము. గనుక మనము సాహిత్య సంబంధమైన విశ్లేషణతో పాత నిబంధనను అన్వేషించుచున్న తరుణంలో, పాత నిబంధన ప్రామాణిక గ్రంథం దాని వివరణాత్మకమైన అధికారమును మన మీద వినియోగిస్తున్న మరి ఎక్కువ విధానములను మనము తెలుసుకొంటాము. క్రీస్తు అనుచరులు ఎల్లప్పుడు బైబిలులోని గ్రంథముల సాహిత్య సంబంధమైన లక్షణములను తమ పరిగణలోనికి కొంత మేరకు తీసికొనినప్పటికిని, పాత నిబంధనను గూర్చిన ఇట్టి ఆలోచన ఇటీవలి సంవత్సరముల కాలములోనే ప్రముఖ పాత్ర వహించింది. గతంలో, దేవశాస్త్ర పండితులలో అనేకులు పాత నిబంధనను ప్రాతిపదికపూర్వకమైన మరియు చారిత్రాత్మకమైన విశ్లేషణ ద్వారా చూశారు. కాని ఇటీవలి దశాబ్దములలో, సమాచారమును ఇచ్చిపుచ్చుకొనడానికి చేయబడు ప్రతి ప్రయత్నము, అది బైబిలులోనిదైనా కాకపోయినా, వ్యాఖ్యానకర్తల ఆసక్తి మరియు చరిత్ర సంబంధమైన వాస్తవాల కంటె మరి ఎక్కువగా తెలియజెప్పుతున్నదని అనేక మంది పండితులు ఉద్ఘాటించారు. మొత్తం మీద, పాఠకుల అభిప్రాయాలను మరియు జీవితాలను ప్రభావితం చేయడానికి చేయబడు ప్రయత్నంలో వారి సొంత దృక్పథములను వ్యక్తం చేయడానికి రచయితలు వారి రచనలను జాగ్రత్తగా కూర్చుతారు. పాత నిబంధన ప్రామాణిక గ్రంథ రచయితల యొక్క ఉద్దేశింపబడిన భావములను వ్యక్తము చేయు శక్తిని, ఈ గ్రంథాన్ని మొట్టమొదట పొంది ప్రజలపై ఉండిన వారి అధికారమును వెల్లడిచేసి, అదే అధికారమును ఈనాడు మన జీవితములకు అన్వయించాలనేది సాహిత్య సంబంధమైన విశ్లేషణ యొక్క లక్ష్యమైయున్నది.

పాత నిబంధనను ఒక పటముగా పరిగణిస్తూ దానితో ఏ యే రీతులలో వ్యవహరింపవచ్చునో యని అన్వేషించడానికి, మనము ఇంతకు మునుపు చేపట్టిన విధానమునే ఇప్పుడు కూడా చేపట్టుదాము. మొదటిగా, పాత నిబంధన విషయంలో, సాహిత్య సంబంధమైన విశ్లేషణను వినియోగించడానికిగల మూలాధారము లేక సమర్థనను గూర్చి మనము మాట్లాడదాము. మరియు రెండవదిగా, సాహిత్య సంబంధమైన విశ్లేషణ యొక్క ప్రాధాన్యతలోనికి వెళ్లాము. మొదట, సాహిత్య సంబంధమైన విశ్లేషణ యొక్క సమర్థనను చూద్దాము. పాత నిబంధనను గూర్చిన ఈ పద్ధతి ఎందుకు క్రమబద్ధమైనదై యున్నది?

## మూలాధారం

సాహిత్య సంబంధమైన విశ్లేషణ యొక్క న్యాయసమ్మతము అనేకమైన విభిన్న విధాలలో స్థాపింపబడవచ్చు, కాని పాత నిబంధనను సాహిత్య సంబంధమైన విశ్లేషణతో సమీపించడమనేది సహాయకరమైనదై యున్నదని చెప్పడానికిగల, రెండు సుపరిచితమైన హేతువులను మనము ఈ పాఠంలో నొక్కివక్కాణించుదాము. మొదటిగా, ఇట్టి పద్ధతికి గల న్యాయసమ్మతమును పాత నిబంధన స్వభావమే సూచిస్తుందని మనము తెలుసుకొంటాము. మరియు రెండవది, పాత నిబంధన ప్రామాణిక గ్రంథం విషయంలో ఈ దృష్టికోణమునకుగల ప్రాముఖ్యతను బైబిలు రచయితల నుండి తీసుకొనబడిన ఉదాహరణములు



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

సూచిస్తున్నాయనే విషయాన్ని మనము గమనిస్తాము. మొదట, సాహిత్య సంబంధమైన పద్ధతి యొక్క విలువను, పాత నిబంధన స్వభావమే ఎలా సూచిస్తున్నదో చూద్దాము.

## లేఖనముల స్వభావము

అనేక విధాలుగా, సాహిత్య సంబంధమైన విశ్లేషణ పాత నిబంధనను చూచుటకు గల పద్ధతియైయున్నది, దీనిని సమర్థించడానికి ఎక్కువ ప్రయాసపడవలసిన అవసరం లేదు. స్పష్టమైన కొన్ని లక్షణాల చేత ఇది ప్రామాణికమైనదని ప్రకటింపబడింది: మొదటిగా, పాత నిబంధన ప్రామాణిక గ్రంథం మనకు పుస్తకముల రూపంలో లేదా సాహిత్య సంబంధమైన ప్రమాణకాంశములుగా లభిస్తున్నది; రెండవదిగా, ఈ పుస్తకములు సాహిత్య సంబంధమైన అధునాతమైన ఆడంబరపూర్వక లక్షణములను చూపుచున్నది; మూడవదిగా, పాత నిబంధనలోని పుస్తకములు సాహిత్య సంబంధమైన గొప్ప వైవిధ్యమునకు ప్రాతినిధ్యం వహిస్తున్నవి. మొదట, పాత నిబంధనను మనకు పుస్తకముల రూపంలో లేదా సాహిత్య సంబంధమైన ప్రమాణకాంశములుగా లభిస్తున్నదనే వాస్తవమును గూర్చి తెలుసుకొందాము.

ప్రాథమిక స్థాయిలోనే, సాహిత్య సంబంధమైన విశ్లేషణ పాత నిబంధన ఒక సాహిత్య సంబంధమైన సంకలనమై యున్నదనే వాస్తవంపై ఆధారపడియుంటుంది; అది సాహిత్య సంబంధమైన ప్రమాణకాంశములను కలిగియున్నది. మనము ఉపయోగించుచున్న పాత నిబంధనలో 39 పుస్తకాలున్నాయని ఆధునిక బైబిలులోని విషయ సూచిక విషయమైన క్షణిక దృష్టి బయలుపరుస్తున్నది. సంబంధిత జాబితా మనందరికీ సుపరిచితమే: ఆదికాండము, నిర్గమకాండము, లేవీయకాండము, సంఖ్యాకాండము, ద్వితీయోపదేశకాండము, యెహోషువ, న్యాయాధిపతులు, రూతు, 1 మరియు 2 సమూయేలు, 1 మరియు 2 రాజులు, 1 మరియు 2 దినవృత్తాంతములు, ఎజ్రా, నెహెమ్యా, ఎస్తేరు, యోబు గ్రంథము, కీర్తనల గ్రంథము, సామెతలు, ప్రసంగి, పరమగీతము, యెషయా గ్రంథము, యిర్మీయా, విలాపవాక్యములు, యెహెజ్కేలు, దానియేలు, హోషేయ, యోవేలు, ఆమోసు, ఓబద్యా, యోనా, మీకా, నహూము, హబక్కూకు, జెఫన్యా, హగ్గయి, జెకర్యా, మరియు మలాకీ

మనకు ఈ పుస్తకముల జాబితా సుపరిచితమైయుండుట ఎంత ముఖ్యమైనదై యున్నదో, సాహిత్య సంబంధమైన విశ్లేషణ దృష్టికోణంలో మనము ఈ పుస్తకములను సమీపించునప్పుడు మనస్సులో ఉంచుకొనాల్సిన అనేక అర్హతలను మనము పేర్కొనడం కూడా అంతే ముఖ్యమైయున్నది. మొదటిగా, మనము మన బైబిలులో కనుగొను పాత నిబంధనలోని పుస్తకముల పేర్లు పామాణిక గ్రంథంలోని ఆదిమమైనవి కావు. కొన్ని పేర్లు యూదు సంప్రదాయముల నుండి వచ్చుచున్నవి, కొన్ని గ్రీకు భాషలోనికి అనువాదము చేయబడిన బైబిలు అయిన సెప్టుజెంట్, అనగా పాత నిబంధన యొక్క ప్రభావముగల ప్రాచీన గ్రీకు అనువాదములో నుండి వచ్చుచున్నవి. ఇంకా కొన్ని అటు తరవాత చాలా కాలం నాటి క్రైస్తవ సాంప్రదాయములలో నుండి వచ్చుచున్నవి. కాని ఈ సమయంలో అత్యంత ప్రాముఖ్యమైన వివరము, 1 సమూయేలు, 2 సమూయేలు, 1 రాజులు, 2 రాజులు, 1 దినవృత్తాంతములు, 2 దినవృత్తాంతములుకు సంబంధించినదై యున్నది. నేటి ఆధునిక బైబిలులో గల ఈ ఆరు పుస్తకములు ఆరంభంలో కేవలము మూడు పుస్తకాలు మాత్రమే: సమూయేలు, రాజులు మరియు దినవృత్తాంతములు. దీనికి అదనముగా, ఎజ్రా

మరియు నెహెమ్యా అనే పుస్తకములు కూడా ఆదియందు ఒక్క గ్రంథమై యుండెనని అనేకమంది భాషానువాదకులు సూచించారు. మనము పాత నిబంధనను సాహిత్య సంబంధమైన విశ్లేషణ దృష్ట్యా చదివినప్పుడు, పాత నిబంధనలోని పుస్తకములు అవి ఆరంభంలో ఇవ్వబడిన విధంగానే వాటిని గమనించవలెనని మనము ఆందోళన చెందుతుంటాము. కాబట్టి, ఈ అర్హతలను మనము మన మనస్సులో ఉంచుకొనడం చాలా ముఖ్యం.

రెండవదిగా, పాత నిబంధనలో ఈ పుస్తకములన్నీ కనబడు వరుస క్రమము చరిత్రయందంతటను వ్యత్యాసమైపోయింది. మనము ప్రస్తుతము ఉపయోగించుచున్న ఆధునిక బైబిలులోని వరుస క్రమము చాలా వరకు సెప్టుజెంట్ లేక గ్రీకు సాంప్రదాయముపై ఆధారపడుచున్నదైయున్నది. కాని, యూదు సాంప్రదాయంలో, లేఖనములలోని చివరి విభాగం మన బైబిలులో ఉన్నదానికి భిన్నమైనదై యున్నది. దీనిని రచనలు అని పిలిచారు, మరియు ఈ పుస్తకములను కలిగియుంటుంది: కీర్తనల గ్రంథము, సామెతలు, యోబు గ్రంథము, పరమగీతము, రూతు, విలాపవాక్యములు, ప్రసంగి, ఎస్తేరు, దానియేలు, ఎజ్రా, నెహెమ్యా, 1 మరియు 2 దినవృత్తాంతములు.

అన్ని సందర్భాలలోను ఇన్ని వైవిధ్యాలున్నప్పటికిని, పాత నిబంధన ప్రామాణిక గ్రంథం సాహిత్య సంబంధమైన పనుల సంకలనమై యున్నదనేది ఇప్పటికిని స్పష్టమైనదైయున్నది, గనుక మనము వాటిని విశ్లేషించు తరుణంలో, సాహిత్య సంబంధమైన ఈ ప్రమాణకాంకముల త్రికరణశుద్ధిని మనము నిర్వహించుకొనుచుండుటయే సముచితమవుతుంది.

ప్రధానాంశముల మరియు చారిత్రాత్మకమైన విశ్లేషణకు తారతమ్యంగా, సాహిత్య సంబంధమైన విశ్లేషణ ద్వారా పాత నిబంధనను ఒక పటముగా పరిగణించడము, పాత నిబంధనను గూర్చిన మన అవగాహనను ప్రామాణిక గ్రంథం యొక్క నమూనాల వంటిదే, ఒక నమూనాగా మార్చు నిమిత్తము చేయబడు ప్రయత్నమవుతుంది. సాహిత్య సంబంధమైన విశ్లేషణలో, దేవశాస్త్ర సంబంధమైన మన మదింపులను ప్రామాణిక గ్రంథంలోని సాహిత్య ప్రమాణకాంశములకు సమాంతరమైయుండు విధానాలలో ఏర్పాటుచేయాలని మనము వెదకుచుందుము. కాబట్టి సహజంగానే, ఏ విధముగాను విశ్లేషణ చేయకుండా, వ్యాఖ్యానించకుండా, అన్వయించకుండా, అవసరమైతే తర్జుమా చేయకుండా, పాత నిబంధన ప్రామాణిక గ్రంథమును అది ఉన్నదీ ఉన్నట్టుగా విడిచిపెట్టడమే, మనము పాత నిబంధనలో కనుగొను దానిని తిరిగి ఏర్పాటు చేయుటను పూర్తిగా తప్పుకోడానికిగల ఒకే ఒక మార్గమైయున్నది. కాబట్టి, తిరిగి ఏర్పాటుచేయడమనేది ఎంతో కొంత మేరకు మానుకొనబడవచ్చు.

అట్లయినప్పటికిని, సాహిత్య సంబంధమైన విశ్లేషణ, పాత నిబంధన యొక్క సాహిత్య సంబంధమైన ప్రమాణకాంశములు ప్రధాన విషయాల కొరకు వెదకుతూ, తిరిగి ఏర్పాటుచేయడాన్ని తగ్గించడానికే ప్రయత్నిస్తుంది. మనము పాత నిబంధన ప్రామాణిక గ్రంథమును ఒక పటముగా పరిగణించినప్పుడు ఆదికాండము, నిర్గమకాండము, లేవీయకాండము, సంఖ్యాకాండము, ద్వితీయోపదేశకాండము మొదలగు పుస్తకములలోని విలక్షణమైన దేవశాస్త్ర సంబంధమైన విషయాలు సంబంధిత పుస్తకాలకే సంబంధించినవై యున్నట్టుగా వివేచించడానికి మనము ప్రయత్నిస్తాము. దీనికి తోడుగా, మనము ఈ పుస్తకాలలోని

ముఖ్యమైన విషయాలకు తగిన ప్రాముఖ్యతను, ఈ పుస్తకాలలో ప్రాధాన్యమైన వాటికి మన వ్యాఖ్యానములలో ప్రాధాన్యతను ఆరోపించడానికి ప్రయత్నిస్తాము.

పాత నిబంధన ప్రామాణిక గ్రంథం యొక్క ప్రధానాంశములు లేదా చరిత్ర సంబంధమైన ప్రమాణకాంశములకు బదులుగా, వాటి కంటె ఎక్కువగా సాహిత్య సంబంధమైన ప్రమాణకాంశములను కలిగియున్నదనే వాస్తవంతోపాటు, సాహిత్య సంబంధమైన విశ్లేషణ పాత నిబంధనలోని పుస్తకాలు అధునాతనమైన సాహిత్య సంబంధమైన లక్షణములను ప్రదర్శిస్తున్నాయనే వాస్తవం చేత కూడా సమర్థింపబడుతున్నది. పాత నిబంధనలోని పుస్తకాలు సామాన్యమైన, ఏమీపట్టనట్టి గద్యకావ్యమైనట్లయితే, సాహిత్య సంబంధమైన విశ్లేషణ చెప్పుకోదగినంత ముఖ్యమైనదై యుండకపోవచ్చు. కాని పాత నిబంధన పుస్తకముల యొక్క సాహిత్య సంబంధమైన అదునాతనము వాటి సాహిత్య సంబంధమైన లక్షణముల విషయంలో మనము బహు జాగ్రత్తగలవారమై యుండవలెనని పిలుపునిచ్చుచున్నది.

సాధారణ అనుభవమునుబట్టి, కొన్ని విధములైన రచనలు ఇతరమైన వాటి కంటె మరి ఎక్కువైన అధునాతన శైలిని మరియు క్లిష్టమైన సాహిత్య సంబంధమైన కళాత్మకతను ప్రదర్శిస్తాయనే విషయం మనకందరికి తెలిసినదే. ఉదాహరణకు, రసగంధమైన పాట రూపంలో వ్రాయబడిన కొనుగోలు పట్టికను కనుగొనడం వింతగా ఉంటుంది. ఆతురముగా వ్రాయబడు జ్ఞాపిక, ఒక పెద్ద నవల పొందునంతటి కళాత్మకమైన ఆసక్తిని అరుదుగా పొందుతుంది. మనకు సామాన్య రచనలు అనుకోకుండా ఎదురైనప్పుడు, వాటిని సరిగా అర్థం చేసుకోడానికి వాటి సాహిత్య సంబంధమైన లక్షణముల మీద సాధారణంగా ఎక్కువ ఆసక్తిని పెట్టవలసిన అవసరముండదు. కాని మనము అద్భుతకరమైన ఒక నవల లేదా మనోహరమైన ఒక పద్యం చదివినప్పుడు, మనము వాటి జటిలతలను గమనించినప్పుడు, మనము వాటిని మరి ఎక్కువ సంపూర్ణంగా ప్రశంసించుటకు గాను, విస్తృతమైన వాటి సాహిత్య సంబంధమైన లక్షణములపై మన దృష్టిని కేంద్రీకరించవలసియుంటుందని మనము తెలుసుకొంటాము. రచయితలు అనుసరించు అధునాతన సాహిత్య సంబంధమైన పారిభాషిక పద్ధతులను వివేచించగలుగుట వలన మనము వారి మూలగ్రంథ పాఠములను అర్థంచేసుకోడానికి మనకు సహాయకరంగా ఉంటుంది.

పరిస్థితి పరిణమిస్తున్నట్టుగా, పురావస్తు శాస్త్రవేత్తలు పాత నిబంధన ప్రపంచ రచనావస్తువులకు సంబంధించినవి విస్తృతమైన శృంఖలాలు కనుగొన్నారు. మన యొద్ద సాహిత్య సంబంధమైన జటిలతను అంత ఎక్కువగా ప్రదర్శింపని సామాన్య ఉత్తరములు, జాబితాలు, రసీదులు మరియు తదితరమైనవి ఉన్నాయి. కాని పురావస్తు శాస్త్రవేత్తలు సాహిత్య సంబంధమైనవి, అద్భుతకరమైన రచనలు కూడా ప్రాచీన పశ్చిమ ఆసియాలో కనుగొన్నారు. బైబిలు దినముల నాటి సంస్కృతులు విస్తృతమైన పౌరాణిక గాథలు మరియు ప్రాచీన ఇతిహాసములు, చట్టపరమైనవి జటిలమైన దస్తావేజులు, ఆచార సంబంధమైనవి సంక్లిష్టమైన మూల గ్రంథ పాఠములు కలిగియుండెను. ఎనుమ ఎలిష్, ది గిల్గామేష్ ఎపిక్, మరియు ది బాల్ సైకిల్స్ అనే వాటిని గూర్చి మనలో అనేకులము వినియుంటాము. ఇవి ఎంతో గొప్ప కళాత్మకతతో కూర్చబడిన వాటిలో ప్రముఖంగా చెప్పుకోదగిన సాహిత్య సంబంధమైన రచనలై యుండినవి.

కాని నిస్సందేహంగా, ప్రాచీన ప్రపంచంలో నుండి ప్రఖ్యాతిగాంచిన అత్యంత విస్తృతమైన సాహిత్య సంబంధమైన రచనలలో చేరిన పాత నిబంధన పుస్తకములు ఉన్నాయి. యోబు పుస్తకమును మించి ఏ



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

నాటకము మరి ఎక్కువ అధునాతనమై యుండగలదు? ఆదికాండమును మించి మరి ఎక్కువ నిశితంగా ఏ వృత్తాంతము నిర్మింపబడగలదు? 23వ దావీదు కీర్తనకంటె మరి ఎక్కువ చిరస్మరణీయమైనదిగా ఏ కావ్యముంటుంది? అత్యధిక ప్రమాణముల ప్రకారం, పాత నిబంధన పుస్తకములు, ప్రాచీన ప్రపంచములోని అతి గొప్ప సంస్కృతులలో గల అతి గొప్ప సాహిత్యం యొక్క సాహిత్య సంబంధమైన కళాత్మకతతో సమానమైనవైయున్నవి లేదా మిన్నయైనవైయున్నాయి.

దురదృష్టవశాత్తు, క్రైస్తువులు ప్రాతిపదికపూర్వకమైన మరియు చారిత్రాత్మకమైన అభిరుచులను అన్వేషించునప్పుడు తరచుగా సాహిత్య సంబంధమైన ఈ లక్షణములను అంతగా పట్టించుకొనరు. కాని వాస్తవానికి, పాత నిబంధన పుస్తకముల యొక్క సాహిత్య సంబంధమైన లక్షణములే వాటి అభివ్యక్తశీలతను సుసాధ్యం చేస్తున్నాయి. పాత నిబంధన సాహిత్యమునకు గల కళాత్మకమైన లక్షణములు, పాత నిబంధన రచయితలు వారి సందేశములను తెలుపడానికి సహాయపడిన సాధనములైయున్నవి. పాత నిబంధన యొక్క సాహిత్య సంబంధమైన లక్షణములను ప్రశంసించుట మనము నేర్చుకొన్నప్పుడే, వాటి సందేశములను తెలియజేయుటకు వాటికున్న శక్తిని — వారి యొక్క ఉద్దేశింపబడిన ప్రభావమును — మనము అర్థం చేసుకొంటాము. ఈ కారణాన్నిబట్టి, మనలను మనము పాత నిబంధన యొక్క ప్రామాణిక గ్రంథ అధికారమునకు అప్పగించుకొనవలసి వచ్చినప్పుడు, సాహిత్య సంబంధమైన విశ్లేషణ అత్యంత ఆవశ్యకమైన అంశమవుతుంది.

పాత నిబంధన సాహిత్య సంబంధమైన ప్రమాణకాంశములు మరియు అధునాతన సాహిత్య సంబంధమైన లక్షణములను ప్రదర్శించుచున్నది గనుక సాహిత్య సంబంధమైన విశ్లేషణను ఉపయోగించుకొనుటతోపాటు, దానిలో గల సాహిత్య వైవిధ్యమునుబట్టి మనము పాత నిబంధన యొక్క సాహిత్య సంబంధమైన విశ్లేషణను కొనసాగించవలెను. పాత నిబంధన ప్రామాణిక గ్రంథం, ప్రతి పేజీలోను ఒకే విధమైన రచన కనబడుచుండు ఒక పల్లపు మైదానం వంటిది కాదు. దానికి బదులుగా, అది నానావిధములైన పర్వతములు, నదులు, సరస్సులు, సారవంతమైన మైదానములు, ఎడారులు, మరియు మహా సముద్రములు గల ఏకస్థల చిత్రపటము వంటిదై యున్నది. అనగా, పాత నిబంధన పుస్తకములు నానా విధములైన సాహిత్య ప్రక్రియలకు ప్రాతినిధ్యం వహిస్తున్నాయని మరొక మాటలో చెప్పుకొనవచ్చు.

పాత నిబంధనలోని ఆదికాండము, నిర్గమకాండము, యెహోషువ, న్యాయాధిపతులు మరియు రూతు గ్రంథం వంటి కొన్ని పుస్తకములు ప్రబలముగా కథావృత్తాంతమై ఉన్నాయి. ఈ పుస్తకములో వంశావళులు, పద్యములు, మరియు ఆరాధన మరియు సామాజిక నిబంధనల వంటివి కొన్ని ఇతర సాహిత్య ప్రక్రియలు కొంత మేరకు మిళితమై యున్నవి. ఆ తరువాత, ప్రబలముగా పద్యకావ్యమునకు సంబంధించిన ఇతర పుస్తకములున్నాయి: కీర్తనలు, యోబు, మరియు ఆమోసు. ఇంకా కొన్ని ఇతర పుస్తకములు మరి ఎక్కువగా శైలీకృతమైయున్న గద్యకావ్యమైయున్నవి, ప్రసంగి, మలాకీ వంటివి. దీనికి మించి, ఉపన్యాసములు ద్వితీయోపదేశకాండము యొక్క ముఖ్య లక్షణమైయున్నది. ఈ విధంగా ఈ జాబితా పెరిగిపోతూనే ఉంటుంది.

పాత నిబంధనలో నానా విధములైన సాహిత్య ప్రక్రియలున్నాయని తెలుసుకొనడం ముఖ్యం, ఎందుకనగా ప్రతి ఒక్క సాహిత్య ప్రక్రియ దాని సొంత లోకమోదములు, దాని ప్రభావమును ప్రదర్శించు సొంత

విధానములు కలిగియున్నది. ప్రతి యొక్క సాహిత్య ప్రక్రియ రచయితల తాత్పర్యములను తెలియజేయు విధానములను మనము తప్పనిసరిగా నేర్చుకొని, మనము పాత నిబంధనను చదువునప్పుడు ఆ తెలివిని అన్వయించుకొనవలెను. ధర్మశాస్త్రమును ధర్మశాస్త్రము వలెనే చదవవలెను, ఉపన్యాసములను ఉపన్యాసములుగానే, కథలను కథలుగానే, పద్యములను పద్యములుగానే, సూక్తులను సూక్తులుగానే, దర్శనములను దర్శనములుగానే, వంశావళులను వంశావళులుగానే చదవవలెను. మన జీవితములను రూపాంతరము చెందించుటలో పాత నిబంధన వాక్యభాగములకు గల శక్తిని వెల్లడిపరచడానికి, పాత నిబంధన రచయితలు తమ సమాచారములను శ్రోతలకు తెలియజేయడానికి ఏ శ్రేణికి చెందిన సాహిత్యమును ఉపయోగించారో, దానిని మనము పరిగణలోనికి తీసుకొనవలెను. ఇటువంటి సాహిత్య సంబంధమైన ప్రక్రియలను గూర్చిన యోచనలు సాహిత్య సంబంధమైన విశ్లేషణతో అత్యంత ప్రధానమైన విషయమైయున్నవి.

## బైబిలు సంబంధమైన ఉదాహరణములు

లేఖనముల స్వభావముతోపాటుగానే, సాహిత్య సంబంధమైన విశ్లేషణ, బైబిలు సంబంధమైన వ్యక్తులు మరియు రచయితలు పాత నిబంధన ప్రామాణిక గ్రంథము యొక్క నిర్దేశమును ఈ విధంగా కూడా వెదకుచుండిరనే వాస్తవముపై ఆధారపడియున్నది. వాస్తవానికి, బైబిలు గ్రంథకర్తలు జాగ్రత్తపూర్వకమైన శ్రద్ధతో పాత నిబంధన వాక్యభాగములను వ్యాఖ్యానించిన ప్రతిసారి, మానవ రచయిత తన శ్రోతలను గూర్చి కలిగియుండు ముఖ్య ఆందోళనలను దృష్టిలో ఉంచుకొని, వారు సాహిత్య సంబంధమైన విశ్లేషణను ప్రముఖమైన పరిమాణములో ఉపయోగించుచుండిరని మనము చెప్పవచ్చు.

ఉదాహరణకు, మార్కు 10:4లో, యేసు ద్వితీ. 24:1లో గల విడాకులను గూర్చిన అంశమును వివరించుచుండిన తరుణంలో, ఆయన తన దృష్టిని సాహిత్య సంబంధమైన విశ్లేషణపై కేంద్రీకరించాడు. మనము ఈ వాక్యభాగములో చదువుచున్నట్టు, ఈ క్రింది మాటలు పలుకుతూ, కొందరు పరిసయ్యులు యేసును విడాకులను గూర్చి సవాలు చేశారు.

> ఒక పరిత్యాగ పత్రిక వ్రాయించి, ఆమెను విడనాడవలెనని మోషే సెలవిచ్చెను (మార్కు 10:4).

యేసు ఈ లోకంలో ఉండిన దినములలో, ఒక పురుషుడు తన భార్యకు పరిత్యాగ పత్రికను వ్రాయించి ఇచ్చినంత వరకు, అతడు ఆచరణాత్మకంగా ఏ హేతువునుబట్టియైనను ఆమెను విడనాడవచ్చునని ఈ వచనము బోధిస్తున్నదని కొందరు పరిసయ్యులు వ్యాఖ్యానించారు. కాని యేసు సంబంధిత సాహిత్య సంబంధమైన ఆలోచనలపై తన దృష్టిని కేంద్రీకరిస్తూ ఈ తప్పుడు వ్యాఖ్యానమును సరిదిద్దాడు. ద్వితీ. 24:1పై వ్యాఖ్యానిస్తూ, యేసు మార్కు 10:5లో గల ఈ క్రింది మాటలు పలికాడు:

> మీ హృదయ కాఠిన్యమునుబట్టి అతడు ఆజ్ఞను మీకు వ్రాసి యిచ్చెను (మార్కు 10:5).



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఇశ్రాయేలీయుల కఠిన హృదయాలకు ఒక ప్రత్యేక సదుపాయముగా మోషే విడాకులను అనుమతించాడని యేసు సూచించాడు.

ఇచ్చటి మన ఉద్దేశముల నిమిత్తము, యేసు ద్వితీ. 24వ అధ్యాయములోని మూల గ్రంథ పాఠమును ప్రత్యేకంగా పరిగణించి దాని వ్యాకరణమునకు లేదా దాని అంతర్యములోని లక్షణములకు మాత్రమే అర్థవివరణ చెప్పలేదని గమనించడం ముఖ్యం. దానికి బదులుగా, ప్రాచీన ఇశ్రాయేలీయులు మోషే యొక్క శ్రోతలనియు, మోషే ఈ గ్రంథమునకు గ్రంథకర్త అనియు ఆయన మోషే ఎరిగియుండిన దాని దృష్ట్యా, యేసు ఈ వాక్యభాగమును పరిష్కారముగా చూశాడు. యేసు ఇశ్రాయేలీయుల కఠిన హృదయమును గూర్చి, మోషే ఇశ్రాయేలీయులకు తన నియమములను ఇచ్చుచుండిన సందర్భములో ఆయన వారి విషయమై అనుభవించుచుండిన ఆందోళనను గూర్చి ఎరిగియుండెను. సరైన సాహిత్య సంబంధమైన తాపత్రయములను, మరి ముఖ్యంగా మోషే కఠిన హృదయులైన తన శ్రోతలను గూర్చి కలిగియుండిన తాత్పర్యములను పరిగణించడంలో పరిసయ్యులు విఫలులయ్యారు. ఏదేమైనప్పటికిని, ఈ విషయాల ప్రాముఖ్యతను యేసు ఎరిగియుండెను, గనుక మోషే నిబంధన వాస్తవానికి ఒక ప్రత్యేక సదుపాయమై యుండినదేగాని ఒక ఆదర్శంగా కాదని చెబుతూ, ఆయన తన తుది అభిప్రాయమును యుక్తముగా తెలియజేశాడు.

సాహిత్య సంబంధమైన విశ్లేషణను గూర్చి మరొక ఉదాహరణము గలతీ. 4:22-24లో కలదు. పాత నిబంధనలోని అబ్రాహాము భార్యయైన శారా మరియు ఆమె కుమారుడు ఇస్సాకు, మరియు శారా యొక్క దాసియైన హాగరు మరియు ఆమె కుమారుడు ఇష్మాయేలు కథలను గూర్చి అక్కడ పౌలు వ్రాస్తున్న వివరము గమనించండి.

> దాసివలన ఒకడును స్వతంత్రురాలివలన ఒకడును ఇద్దరు కుమారులు అబ్రాహామునకు కలిగిరని వ్రాయబడియున్నది గదా? అయినను దాసివలన పుట్టినవాడు శరీరప్రకారము పుట్టెను, స్వతంత్రురాలివలన పుట్టినవాడు వాగ్దానమునుబట్టి పుట్టెను. ఈ సంగతులు అలంకార రూపకముగా చెప్పబడియున్నవి. ఈ స్త్రీలు రెండు నిబంధనలై యున్నారు (గలతీ. 4:22-24).

ఈ వచనములలోను మరియు వాటిని చుట్టుముట్టియున్న సందర్భములోను మనము చెప్పుకొనగల దాని కంటె యింకా ఎంతో ఎక్కువ వివరమున్నది, కానీ ప్రస్తుతానికైతే మన దృష్టిని పౌలు ఇలా వ్యాఖ్యానించుటలో అతని హృదయములో నున్న విషయంపై కేంద్రీకరించుదాము. శారా మరియు ఆమె కుమారుడు ఇస్సాకుతో, హాగరు మరియు ఆమె కుమారుడు ఇష్మాయేలుతో అబ్రాహాము సలుపుచుండిన అన్యోన్య చర్యలు “అలంకార రూపముగా చెప్పబడియున్నవి,” ఏలయనగా, “ఈ స్త్రీలు రెండు నిబంధనలైయున్నారు” అని పౌలు 24వ వచనంలో చెబుతున్నాడు. అనగా, అబ్రాహాము ఈ నలుగురితో సలిపిన అన్యోన్య చర్యలు, దేవునితో కూడా నిబంధన జీవితమును జీవించడానికి ప్రజలు సంబంధం కల్గియుండు మార్గముల కొరకు, గంభీరమైన దేవశాస్త్ర సంబంధమైన ధ్వనింపులు కలిగియుండినవని పౌలు అర్థం చేసుకొన్నాడని మరొక మాటలో చెప్పుకొనవచ్చు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

దేవశాస్త్ర సంబంధమైన ఈ ధ్వనింపులను అవగాహనకు తెచ్చుకోడానికి, మనము మొదట అబ్రాహాము జీవితంలో సంభవించిన సంఘటనలను చూద్దాము. అబ్రాహాము దేవునితో కూడా సంబంధం కలిగియుండుటకు అతని యెదుట రెండు మార్గములుండినవని ఆదికాండములో వ్రాయబడిన వృత్తాంతము స్పష్టంగా తెలిపింది: ఒక ప్రక్క సహారా మరియు ఆమె కుమారుడు ఇస్సాకు, మరొక ప్రక్క హాగరు మరియు ఆమె కుమారుడు ఇష్మాయేలు. ఒక ప్రక్క అతనికి శారా ద్వారా ఒక సంతానమును అనుగ్రహించునని దేవుడు వాగ్దానము చేసినప్పుడు, అబ్రాహాము దేవుని మీదనే ఆధారపడుచు, దేవుని యెడల విశ్వసనీయమైనవాడై యుండెను. దేవుని మీద మరియు ఆయన వాగ్దానము మీద ఆధారపడుట గూర్చిన ఈ మార్గము కష్టమైనదై యుండినది, కాని అది దేవుని ఆశీర్వాదమును పొందడానికి గల మార్గమై యుండినది. ఏదేమైనప్పటికిని, మరొక ప్రక్క ఐగుప్తీయురాలైన దాసియగు హాగరు ద్వారా సంతానము కలిగియుండవలెనని అబ్రాహాము తన సొంత ప్రయాసముల మీద ఆధారపడినప్పుడు అతడు దేవుని యెడల అపనమ్మకస్థుడైయుండెను. అబ్రాహాము తన సొంత ప్రయాసములపై ఆధారపడుచుండిన ఈ విధానం వలన దేవుడు అతనికి విరోధంగా తీర్పుతీర్చాడు. ప్రాథమికమైన ఈ మాదిరులను మన మనస్సులలో ఉంచుకొంటు, ఇశ్రాయేలీయులను మోషే వాగ్దానము చేయబడిన దేశమునకు నడిపించుచుండిన సందర్భంలో ఈ మాదిరులను తాను ఉపయోగించుకొనిన విధానములను చూద్దాము.

మోషే, అబ్రాహాము జీవితమును గూర్చి వ్రాయుచుండగా, అబ్రాహాము యొక్క ఎంపికలకు సంబంధించిన గంభీరమైన ప్రముఖతను అతడు పూర్తిగా ఎరిగియుండెను. వాస్తవానికి, అవి ఆనాటి ఇశ్రాయేలీయులైన తన పాఠకులు ఎదుర్కొనిన జీవితము యొక్క రెండు మార్గములకు ప్రతినిధులుగా నిలుచునట్లు అతడు ఈ కథలను ఆదికాండములో మనకు తెలియజేశాడు. ఒక ప్రక్క దేవుడు వాగ్దాన దేశమును వారి స్వాధీనమునకు అప్పగించునని చేసిన తన వాగ్దానములను నెరవేర్చునట్లు, ఇశ్రాయేలీయులు దేవుని మీద ఆధారపడుచు, ఆయన యెడల నమ్మకమైనవారై యుండాలని మోషే వారికి పిలుపునిచ్చాడు. దేవుడు మరియు ఆయన వాగ్దానము మీద ఆధారపడటం కష్టంగా ఉండినది, కాని దీవింపబడుటకు అదే మార్గమైయుండినది. మరొక ప్రక్క అబ్రాహాము ఐగుప్తీయురాలైన దాసి, హాగరు వైపు మళ్లినట్టుగా, ఇశ్రాయేలీయులు ఐగుప్తు వైపు వెనుదిరిగి మానవ ప్రయాసములపై ఆధారపడకూడదని మోషే వారికి పిలుపునిచ్చాడు. వెనుదిరుగుట వలన ఇశ్రాయేలు మీద దేవుని తీర్పు వస్తుంది.

మోషే యొక్క అసలు అర్థమును గూర్చిన ఈ దిశానిర్దేశనమును అనుసరిస్తూ, పౌలు ఈ కథలను గలతీయ సంఘములు ఎదుర్కొనుచుండిన ఎంపికలకు అన్వయిస్తున్నాడు. గలతీయులు పౌలు ద్వారా ప్రాప్తించిన యథార్థమైన సువార్త మరియు యెరూషలేము ప్రతినిధుల నుండి బయలుదేరి వారి సంఘముల వరకు చేరిన అబద్ధ సువార్త మధ్య ఎంపిక చేసుకొనవలసియుండినది. రక్షణ కేవలము క్రీస్తునందలి దేవుని వాగ్దానముల యందు విశ్వాసముంచుట ద్వారానే కలుగుతుందనేది యథార్థమైన సువార్తయై యుండినది. అబద్ధ సువార్త ప్రజలను దేవుని వాగ్దానములలోగల విశ్వాసము నుండి విశ్వాసభ్రష్టులనుగా చేసి, రక్షణ మార్గముగా ధర్మశాస్త్రమునకు లోబడుటయనే మానవ ప్రయాసముల వైపు మళ్లించినది. మరియు పౌలు గలతీయులకు వ్రాసిన పత్రికలో చెప్పినట్టు, దేవుని వాగ్దానముల యందలి విశ్వాసమునకు సంబంధించిన యథార్థమైన సువార్తను అనుసరించువారు శారా పిల్లలును, వాగ్దానమునకు వారసులునై యున్నారు, కాని



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

అబద్ధ సువార్తను అనుసరించువారు హాగరు పిల్లలై, రక్షణ వరమునకు వారసులు కారు. దేవుని వాగ్దానముల యందలి విశ్వాస విషయమైన యథార్ధ సువార్త దీవెనల దిశగా నడిపిస్తుందనియు, ధర్మశాస్త్రమునకు లోబడవలెనను అబద్ధ సువార్త కేవలము తీర్పునకే దారి తీస్తుందనియు పౌలు స్పష్టం చేశాడు. అది సాహిత్య సంబంధమైన విశ్లేషణ విషయమై పౌలు కలిగియుండిన ఆందోళన, అతడు ఆదికాండమును గలతీయలోని సంఘములకు ఎంతో కఠినముగా అన్వయించునట్లు అతనిని నడిపించిన ఆదికాండములోని కథలలో సాహిత్య సంబంధమైన వ్యక్తులను మోషే ఉపయోగించిన విధానములపై ఉండిన ఆసక్తి గూర్చినదై యుండినది.

పాత నిబంధనను సాహిత్య సంబంధమైన ఒక చిత్రముగా వ్యవహరించుటకు గల మూలాధారమును మనము తెలుసుకొన్నాము కాబట్టి, ఇప్పుడు సాహిత్య సంబంధమైన విశ్లేషణపై మన దృష్టిని కేంద్రీకరించుదాము. పాత నిబంధన ప్రామాణిక గ్రంథమును మనము ఈ విధంగా చూసినప్పుడు మన ఆందోళన ఏమై యుండవలెను? మనము మన దృష్టిని ఏ విషయముపై కేంద్రీకరించవలెను?

## ప్రధాన విషయము

సాహిత్య సంబంధమైన విశ్లేషణను గూర్చి ఆందోళనలను మనము వర్ణించడానికి అనేక మార్గాలున్నాయి, కాని మన ఉద్దేశముల నిమిత్తం, మూడంతల స్పష్టత దృష్ట్యా ఆలోచించడం మనకు సహాయకరంగా ఉంటుంది. మొదటిది, ఒక వాక్యభాగమును రచించిన రచయితతో మనము ఆందోళన చెందుతున్నాము. రెండవది, మనము ఆ వాక్యభాగము వ్రాయబడిన అసలు శ్రోతలపై మన దృష్టిని కేంద్రీకరిస్తున్నాము. మూడవది, మనము అధ్యయనము చేయుచున్న వాస్తవమైన దస్తావేజులలో లేక మూల గ్రంథ పాఠంలో మనము ఆసక్తిపరులమైయున్నాము. పాత నిబంధన రచయితల విషయమై యోచించుటలో గల ప్రాముఖ్యతను గూర్చి మొదట ఆలోచన చేద్దాము.

### రచయిత

నిస్సందేహంగా, పాత నిబంధన అంతటి యొక్క మూల గ్రంథకర్త దేవుడే. పాతనిబంధన ప్రామాణిక గ్రంథము యొక్క రచన మొత్తమును ఆయనే ప్రేరేపించాడు, దానికి ఆయనే పైవిచారణాధికారియై యున్నాడు. కాని మనము మరొక పాఠంలో చూచినట్టుగా, ఈ ప్రేరేపణ ఇంద్రియ సంబంధమైనదై యుండినది. ప్రామాణిక గ్రంథంలోని పాత నిబంధన పుస్తకములను సృష్టించడానికి దేవుడు మానవ రచయితల యొక్క నేపథ్యములను, ఆలోచనలను, అనుభూతులను, మరియు తాత్పర్యములను ఉపయోగించాడు, గనుక మనము పాత నిబంధనను చదువునప్పుడు ఈ మానవ విషయములను గూర్చి ఎక్కువ ఆలోచించుచుండవలెను. మనము మన దృష్టిని రచయితలపై కేంద్రీకరించునప్పుడు, రెండు దిశలలో దృష్టి నిలువవలసియుంటుంది: ఒక ప్రక్క అనేక అపాయములను గూర్చి మనము అప్రమత్తులమై యుండాలి, మరొక ప్రక్క అనేక ప్రయోజనములను గూర్చి మనము ఆలోచించాలి.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఉజ్జాయింపైన ఊహలో మనము నిమగ్నమైనప్పుడు, పాత నిబంధనను రచించిన మానవ రచయితలపై కేంద్రీకరింపబడిన దృష్టి వలన అనేక అపాయములు కలుగును. గతంలో, అనేక మంది వ్యాఖ్యాతలు తమ దృష్టిని మానసిక శాస్త్రమునకు సంబంధించిన మరియు సామాజికపరమైన ఉజ్జాయింపైన ఊహాగానాలతో, చిక్కుబడిన అల్లికలను ఉత్పత్తిచేయు విధానములలో రచయితలపై కేంద్రీకరించారు. రచయిత యొక్క నిక్కచ్చియైన గుర్తింపు, అతడెదుర్కొనిన నిర్దిష్టమైన పరిస్థితులు, మరియు అతని దేవశాస్త్ర సంబంధమైన ప్రేరేపణల వంటి విషయాలపై ఒత్తిడి కలుగజేయుట ద్వారా వారు కొంత మేరకు, దీనిని చూశారు. ఇటువంటి విషయాలు ముఖ్యమైనవై ఉంటున్నట్టుగానే, మనము మనకు తెలిసిన దానికి ఆవల సమాధానముల కొరకు ఒత్తిడి చేసినట్లయితే, మనము మన వ్యాఖ్యానములను సారహీనమైన ఊహాగానాలపై ఆధారపడుచున్నవాటిగా చేయుచున్నవారమవుదుము. రచయితపై గల ఇటువంటి మితిమీరిన ఉద్ఘాటనకు, రచయిత యొక్క తాత్పర్యములను గూర్చి మనము చేసే పునర్నిర్మాణములకు ఎక్కువ ప్రాముఖ్యతనిస్తూ, "బుద్ధిపూర్వకమైన మిథ్యాహేతువు" అని సరదాగా ఒక బిరుదు పెట్టబడవచ్చు.

కాని మరొక ప్రక్క మనము జాగ్రత్తపరులమును, బాధ్యులమునై యున్నట్లయితే, మన దృష్టిని రచయితలపై కేంద్రీకరించుట వలన గొప్ప ప్రయోజనమున్నది. మనము తరువాత పాఠములలో నేర్చుకొనబోతున్నట్టుగా, బైబిలు రచయితలను గూర్చి మనకు మనము ఆశించినంత ఎక్కువగా తెలియకపోవచ్చు, కాని వారి రచనలను అర్థంచేసుకోడానికి మనకు సహాయకరంగా ఉండు విషయాలను మనము ఎలాగైనా తెలిసికొనవచ్చు. వారి గుర్తింపులు, వారి విశాలమైన పరిస్థితులు, మరియు వారి ప్రాథమిక దేవశాస్త్ర సంబంధమైన ప్రేరేపణలను గూర్చి మనము సాధారణ జ్ఞానమును తమతమ పరిమాణములలో కలిగియుండగలము.

ఉదాహరణకు, దినవృత్తాంతముల రచయిత, లేదా చరిత్రకారుడు అని అతడు తరచుగా పిలువబడుతున్నాడు. ఇంతకూ, ఇతనెవరై యుండెనో మనకు నిశ్చయంగా తెలియదు. మనకు అతని పేరు తెలియదు లేదా కచ్చితమైన అతని సామాజిక స్థాయి, లేదా సరిగ్గా అతడు ఎప్పుడు జీవించాడు లేక తన పుస్తకమును ఎప్పుడు రచించాడో మనకు తెలియదు. అతని మానసిక ఉన్ముఖతలు లేదా అతని వ్యక్తిగత బలాబలాలను గూర్చి మనకు ఎక్కువగా తెలియదు. కాబట్టి, ఒక రచయిత రచించిన పుస్తకమును గూర్చి మనము వ్యాఖ్యానించునప్పుడు ఈ విధమైన ఆలోచనలపైనే బహుగా ఆధారపడటం వలన తప్పుడు భావాలను నిర్మించుకొనే ప్రమాదమున్నది.

అట్లయినప్పటికిని, అతని గూర్చిన విలువైన సమాచారమును మనము పాత నిబంధనలో నుండే రాబట్టుకొనవచ్చు. ఉదాహరణకు, చరిత్రకారుడు చెరకు కొంత కాలం తరువాత, ఇశ్రాయేలీయులలో అనేకులు తిరిగి వాగ్దానము చేయబడిన దేశానికి వచ్చినప్పుడు జీవించి, రచించాడనే విషయం మనకు తెలిసినదే. ఇది నిశ్చయమైనది, ఎందుకనగా 1 దిన. 9:1-44లో గల వంశావళులు, తిరిగి వచ్చిన వారి జాబితానిచ్చుచున్నవి, మరియు తన పుస్తకంలోని చివరి వచనం అనగా 2 దిన. 36:23, యూదులు తమ దేశానికి తిరిగి రావలెనని పారసీక దేశపు కోరేషు జారీచేసిన ఆజ్ఞను పేర్కొంటున్నది.

అతడు ఇశ్రాయేలులోని ఉన్నత వర్గమునకు చెందిన విద్యావంతుల మధ్య ఉండెనని కూడా మనకు తెలియును. అతడు సమూయేలు మరియు రాజుల గ్రంథములలోని పెద్ద పెద్ద వాక్యభాగాల నుండి

ఉల్లేఖించాడు, మరియు బైబిలులోని ఇతర పుస్తకాలను కూడా సూచించాడు. ఇంత కంటె ఎక్కువగా, రాజసంగల వార్షిక సంఘటనలను గూర్చిన విషయాలను 1 దిన. 27:24లో చరిత్రకారుడు ప్రస్తావించాడు. మరియు పాత నిబంధనలో కనిపించని ప్రవచనాత్మకమైన ప్రవచన పలుకులను గూర్చిన ప్రస్తావనలను 2 దిన. 9:29లోను చరిత్రకారుడు పేర్కొంటున్నాడు.

దీనిని మించి, అతని పుస్తకములను సమూయేలు మరియు రాజుల గ్రంథములతో పోల్చడం ద్వారా, చరిత్రకారుని యొద్ద అత్యంత ప్రాముఖ్యమైన అనేక దేవశాస్త్ర సంబంధమైన నిబద్ధతలుండినవని మనకు తెలియుచున్నది. అతడు దావీదు కుటుంబము యెడల మరియు యెరూషలేములోని దేవాలయము యొక్క పవిత్రత విషయంలో చాలా నిబద్ధుడైయుండెను. మోషే ధర్మశాస్త్రము ఇశ్రాయేలీయుల విశ్వాసమునకును, జీవితమునకును మార్గదర్శియై యున్నదని అతడు పదే పదే ప్రస్తావించాడు. దేవుడు తన ప్రజలను వారి విశ్వాసపాత్రము మరియు విశ్వాసద్రోహమునుబట్టి, ఒకానొక తరములోపల దీవించిన మరియు శపించిన విధానములో చరిత్రకారుడు చాలా ఆసక్తిపరుడైయుండెనని, అతడు పాపము మరియు అవిధేయత వలన కలుగు సత్వర పర్యవసానములను గూర్చిన ఉదాహరణములను ఒక్క చోట కూర్చిన విధానమును గుర్తించడం ద్వారా మనము తెలుసుకొనుచున్నాము.

చరిత్రకారుని నమ్మకములు మరియు నిరీక్షణలను గూర్చి మనము మాట్లాడగల ఇతరమైనవి ఇంకా అనేక విషయాలున్నాయి, కాని ముఖ్యమైనదేమనగా: అతడు తన ఆదిమ పాఠకులను ప్రభావితం చేయడానికి సాహిత్య సంబంధమైన పద్ధతులను ఉపయోగించిన విధానమును విశ్లేషించడానికి చరిత్రకారుని గూర్చి మనకు కావలసిన జ్ఞానం ఉన్నది. బైబిలు రచయితలను గూర్చి మరి ఎక్కువ సమాచారం మన యొద్ద ఉన్నది గనుక మనము చేసే వ్యాఖ్యానములలో రచయితపై క్రమముగా దృష్టిని కేంద్రీకరించుట బహు ప్రయోజనకరమై యుంటుంది.

## శ్రోతలు

రచయితపై దృష్టి కేంద్రీకరించుటతోపాటు, పాత నిబంధనగూర్చిన బాధ్యతతో కూడిన సాహిత్య సంబంధమైన విశ్లేషణ ఆదిమ శ్రోతలను గూర్చి కూడా ఆలోచించుచున్నది. వారి పరిస్థితి ఏమై యుండినది? వారు పొందిన లేఖనముల చేత వారు ఎలా ప్రభావితం చేయబడాలి? మరొక పర్యాయం, పాత నిబంధన పుస్తకముల రచయితలను గూర్చి మనము ఆలోచించునప్పుడు అపాయాలు మరియు ప్రయోజనాలు ఉన్నట్టే, ఆదిమ శ్రోతలపై మన దృష్టిని కేంద్రీకరించుట వలన కలుగు అపాయములు మరియు ప్రయోజనాలను గూర్చి కూడా మనము అప్రమత్తులమై యుండాల్సిన అవసరమున్నది.

మరొక ప్రక్క సాహిత్య సంబంధమైన విశ్లేషణల యొక్క కొన్ని రూపములు లేఖనముల రచయితలను గూర్చి అత్యధికంగా ఊహించుకొనుచున్నట్టే, ఇతరులు శ్రోతలను గూర్చిన సవివరమైన జ్ఞానముపై మరి ఎక్కువగా ఆధారపడుదురు. శ్రోతల యొక్క కచ్చితమైన గుర్తింపును గూర్చి వారు ఉజ్జాయింపుగా ఊహించుకొంటారు. శ్రోతల యొక్క పరిస్థితులను గూర్చిన నిర్దిష్టమైన వివరాలను వారు తిరిగి నిర్మిస్తారు. శ్రోతల మానసిక పరిస్థితులను వారు ఊహించుకొంటారు. వారి బలాబలాలను గూర్చి మితిమీరి ఊహించుకొంటారు. ఇటువంటి పరిస్థితులు వ్యాఖ్యానములలో మరి ఎక్కువగా కేంద్రీకృతమైయున్నప్పుడు,



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

మనము మరొక పర్యాయం మానసిన మరియు సామాజిక ఊహాగానమనే ప్రమాదంలో పడుదుము, మరియు ఈ హేతువునుబట్టియే, శ్రోతలపై పెట్టబడు మితిమీరిన ఉద్ఘాటనను, "ప్రభావితముచేయు అభాస" అని పిలువవచ్చు.

ఉదాహరణకు, దినవృత్తాంతముల గ్రంథముల విషయంలో, చరిత్రకారుడు కేవలము యాజకులు లేదా దావీదు కుటుంబము, లేదా సాధారణ ప్రజానీకం వంటి ఎంపిక చేయబడిన ప్రజాగుంపు కొరకు రచించాడో మనకు నిజముగా తెలియదు. ఈ రచనల పట్ల ఎంత మంది అడ్డగించువారై లేదా తమ అసంతుష్టిని తెలుపుతున్నవారై యుండిరో మనకు తెలియదు. వారు ఎజ్రా మరియు నెహెమ్యాకు ముందటి కాలములో, లేదా అదే కాలములో, లేక ఆ తరువాత కాలంలో జీవించారో మనకు కచ్చితంగా తెలియదు. నిస్సందేహంగా, ఈ విషయాలు తెలియుట వలన మనము చేసే వ్యాఖ్యానములను అది మరి ఎక్కువ స్పష్టం చేయవచ్చు. కాని ఈ సమయంలో మనము ఇటువంటి విషయాలను ధృవీకరించడానికి మనకు మార్గం లేదు, గనుక మనము వాటిని గూర్చి ఊహించనప్పుడు మన వ్యాఖ్యానము ఎక్కువ బాధ్యత వహించాల్సి ఉంటుంది.

ఏదేమైనప్పటికీ, అదే సమయంలో, శ్రోతలను గూర్చి యోచించుట ద్వారా మనము రాబట్టుకొనగలవి అనేక ప్రయోజనములున్నవి ఎందుకనగా సహాయకరంగా నుండు సాధారణ సమాచారం మనకు సాధారణంగా ఎక్కువగానే తెలిసియుంటుంది. ఎక్కువ సాధారణమైన పదజాలములో చెప్పుకొంటే, ఉద్దేశింపబడిన శ్రోతలు ప్రాచీన హెబ్రీ భాషను చదువలేకపోయినను, అర్థం చేసుకొనగలిగియుండిరని మనకు తెలియును. వారి సాధారణ స్థలం మనకు చాలా సార్లు తెలుస్తుంది. వారనుభవించిన కొన్ని ముఖ్య సంఘటనలు పదే పదే మనకు తెలియుచున్నవి. ఈ ప్రజాగుంపులకు సంబంధించినంత వరకు, నిబంధన బాధ్యతల విషయంలో దేవుని యెదుట వారిలో కొందరు విశ్వాసపాత్రమైనవారై యుండిరి, మరి కొందరు విశ్వాసఘాతకులై యుండిరని కూడా మనకు తెలుసు.

దినవృత్తాంతముల విషయంలో, ఆదిమ శ్రోతలను గూర్చి మనకు యింకా తెలుసు. 1 దిన. 9వ అధ్యాయములోని వంశావళులు వాగ్దాన దేశమునకు తిరిగి వచ్చిన ప్రజల జాబితాతో ముగియుచున్నవనే వాస్తవము, చరిత్రకారుడు వాగ్దాన దేశంలో అతనితో కూడా నివశించిన ప్రజల నిమిత్తము రచించాడని సూచించుచున్నది. హగ్గయి, జెకర్యా, మలాకీ, ఎజ్రా మరియు నెహెమ్యా వంటి పుస్తకములలో నుండి వారి సాధారణ సామాజిక పరిస్థితులను గూర్చి కూడా మనము ఎంతో తెలుసుకొనవచ్చు. ఇవి కష్టకాలములై యుండినవి. ప్రవక్త యొక్క ఆశలకు భిన్నంగా, వాగ్దాన దేశానికి కొందరు ఇశ్రాయేలీయులు మాత్రమే తిరిగి వచ్చారు. దేవాలయములోని ఆరాధన బహు బలహీనంగా ఉండినది, మరియు దావీదు సింహాసనము పునఃస్థాపించబడలేదు. దేశం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్నది. ఇశ్రాయేలు పదే పదే సంఘర్షణలు మరియు యుద్ధములను గూర్చిన బెదిరింపులను అనుభవించినది. శ్రోతల పరిస్థితులను గూర్చిన ఇటువంటి విషయాలను మనము అత్యధిక స్పష్టతతో, ఎలాంటి ఊహాగానాలు లేకుండానే తెలుసుకొనవచ్చు.

ఆదిమ శ్రోతలను గూర్చి మనకు తెలిసిన విషయం, దినవృత్తాంతముల ఉద్దేశము మరియు ఆదిమ అర్థమును గూర్చిన లోతైన మెప్పును మనము సంపాదించుకొనగలుగునట్లు మనకు సహాయకరంగా ఉంటుంది. తత్ఫలితంగా, దినవృత్తాంతముల గ్రంథములలోని నిర్దిష్టమైన ప్రతి వాక్యభాగమును గూర్చిన వ్యాఖ్యానములు ఆదిమ శ్రోతలను గూర్చి మనకు తెలిసినదాని దృష్ట్యా ముందుకు సాగాలి.

రచయిత మరియు శ్రోతలను గూర్చి మనకు తెలిసిన విషయాలను ఆలోచించుటలో గల ప్రాముఖ్యతను గూర్చి తెలుసుకొన్నాము, గనుక మనమిప్పుడు పాత నిబంధన యొక్క సాహిత్య విశ్లేషణకు సంబంధించిన మూడవ మరియు ప్రాథమికమైన స్పష్టత వైపు మళ్లవలసియున్నది — దస్తావేజును గూర్చిన ఆందోళనయే.

## దస్తావేజు

మనము "దస్తావేజు" అనే పదమును ప్రయోగిస్తుండగా, అది మన దృష్టిలో నున్న పాత నిబంధనలోని ఏ భాగమునైనా సూచిస్తుంది, అది కేవలము ఒకటి రెండు వాక్యాలు కావచ్చు, ఒకటి రెండు వచనాలు కావచ్చు, కొన్ని వచనాలున్న ఒక భాగం కావచ్చు, ఒక అధ్యాయం కావచ్చు, పుస్తకంలోని ఒక విభాగం కావచ్చు, పుస్తకం మొత్తం కావచ్చు, పుస్తకముల సమూహం కావచ్చు, లేదా పాత నిబంధన ప్రామాణిక గ్రంథం మొత్తం కావచ్చు. ఈ అన్ని సందర్భాలలోను, దస్తావేజుపై కేంద్రీకరింపబడిన మన దృష్టి సాహిత్య విశ్లేషణకు ముఖ్యమైయున్నది.

దురదృష్టవశాత్తు, ఇటీవలి దశాబ్దములలో, వ్యాఖ్యానము చేయడానికి మనకు అవసరమైనది దస్తావేజే అని అనేక మంది వ్యాఖ్యాతలు అర్థించారు. రచయిత మరియు శ్రోతలను గూర్చి యోచించుటలో ఇమిడియున్న అనిశ్చయతలను తొలగించడానికిగాను, మనము రచయిత మరియు శ్రోతలకు అధిక ప్రాధాన్యతను ఆరోపించాల్సిన అవసరం లేదని ఈ పండితులు తర్కించారు. వాస్తవానికి, అనుసరించడానికి ఇది క్షేమకరమైన నిర్దేశనము కాదు ఎందుకనగా అదే దస్తావేజు, అది బైబిలు సంబంధమైనదైనా కాకపోయినా, దానిని వ్రాసినదెవరు మరియు అది ఎవరికి వ్రాయబడింది మొదలగు వివరాల ఆధారంగా అది చాలా వరకు వేరైన అర్థములనియ్యవచ్చు. వ్యాఖ్యాతలు తమ దృష్టిని ప్రత్యేకించి దస్తావేజుపైనే కేంద్రీకరించడానికి ప్రయత్నిస్తూ, రచయిత మరియు శ్రోతలను నిర్లక్ష్యము చేయునప్పుడు, దస్తావేజులోనే అపరిమితమైన ఆశలను పెట్టుకొంటూ, "కళ్లకు కట్టినట్టున్న అవాస్తవం" అని మనము పిలువగల ఒక పొరపాటు చేస్తారు.

రచయిత మరియు శ్రోతల సందర్భములో దస్తావేజును జాగ్రత్తగా పరిశీలించుటలోగల ప్రాముఖ్యతను దృష్టాంతరీకరించడానికి, మనము 2 దిన. 33:1-20లో నున్న మనష్షే ఏలుబడిని పరిశీలనగా మననం చేద్దాము. మనము ఈ వాక్యభాగమును అధ్యయనం చేయునప్పుడు, మనష్షే గూర్చి 2 రాజులు 21:1-18లో సమాంతరమైన నివేదిక ఉంటున్నందువలన మనకొక గొప్ప సానుకూలత ఏర్పడుతున్నది. వాస్తవానికి, దినవృత్తాంతముల రచయిత, సాహిత్య సంబంధమైన విశ్లేషణకు చాలా ముఖ్యమైనవైయున్న విధానములలో, 2 రాజులూ 21వ అధ్యాయము యొక్క నకల తీస్తూ, దానిలో మార్పులు చేస్తూ, కొన్ని విషయాలను తొలగిస్తూ, కొన్ని విషయాలు చేర్చుతూ ఉండినాడు. 2 రాజుల గ్రంథము యొక్క వివరణతో మొదలుపెడదాము.

2 రాజులు 21వ అధ్యాయము ఐదు సమరూపములో నున్న భాగములుగా విభాగింపబడింది: ఒకటి, మొదటి వచనము, మనష్షే ఏలుబడి యొక్క ఆరంభము; రెండు, 2-9 వచనములు, విగ్రహారాధన చేయుట ద్వారా మనష్షే చేసిన పాపము; మూడు, 10-15 వచనములు, మనష్షేను గూర్చిన ప్రవచనాత్మకమైన ఖండన;

నాలుగు 16వ వచనము, దౌర్జన్యమునకు పూనుకొనుట వలన మనష్షే చేసిన మరొక పాపము; ఐదు, 17-18 వచనములు, మనష్షే ఏలుబడి యొక్క ముగింపు.

ఈ సంక్షిప్త వర్ణన సూచిస్తున్నట్టుగా, 2 రాజులు 21వ అధ్యాయంలో, మనష్షే ఆది నుండి అంతము వరకు కూడా దుష్టుడుగానే వర్ణింపబడ్డాడు. అతడొక ఘోర పాపిగా పరిచయం చేయబడ్డాడు. మనష్షే యొక్క విగ్రహారాధనను గూర్చి కథలోని రెండవ భాగం విస్తృతంగా విశదపరుస్తున్నది; అతడు ఆలయమును విగ్రహములతో అపవిత్రపరచాడు, ప్రజలు కనానీయుల కంటె మరి ఎక్కువైన పాపము చేయునట్లు ప్రేరేపించాడు. ఇతిహాసములోని మూడవ భాగం, దేవుని ప్రవక్తలు మనష్షేను గూర్చి చేసిన భయంకరమైన ఖండింపై యున్నది. ఈ వచనముల ప్రకారం, మనష్షే చేసిన పాపముల వలన యెరూషలేము నాశనమయ్యింది, ప్రజలు బహిష్కరింపబడ్డారు. మనష్షే, యెరూషలేములో పట్టణ వీధులను నిర్దోషుల రక్తంతో నింపాడని ఇతిహాసములోని నాలుగవ భాగం పేర్కొంటున్నది. ఇక చివరి భాగం, మనష్షే మరణించాడనియు, పాతపెట్టబడినాడనియు సామాన్యంగా నివేదించుచున్నది. 2 రాజులు 21వ అధ్యాయంలో, మనష్షే తన జీవితంలో ప్రదర్శించిన విమోచనార్థమైన ఒక్క లక్షణమైనను పేర్కొనబడలేదు.

ఇప్పుడు 2 దిన. 33వ అధ్యాయంలో మనష్షే ఏలుబడిని గూర్చి వ్రాయబడిన వివరమును చూద్దాము. ఈ వివరము 2 రాజులు 21వ అధ్యాయంతో విభేదించదు, కాని ఇది చాలా వ్యత్యాసమైనదై యున్నది. 2 దిన. 33:1-20 కూడా ఐదు ముఖ్య భాగాలుగా విభజింపబడింది: ఒకటి, 1వ వచనం, మనష్షే ఏలుబడి ప్రారంభమగుట, ఇది ఎక్కువగా 2 రాజుల గ్రంథంలో నుండి సూటిగా నకలు చేయబడింది; రెండు, 2-9 వచనములు, మనష్షే చేపట్టిన విగ్రహారాధనలు 2 రాజులు 21:1-9లో ఉన్నదానికి కొంచెం భిన్నంగా పునఃలెక్కింపబడినవి. ఇంతవరకు, చరిత్రకారుని వివరము, 2 రాజులు గ్రంథంలో నున్న వివరమును బహు దగ్గరగా పోలియున్నది. ఈ రెండు రికార్డులలోను మనష్షే ఒక భయంకరమైన పాపిగా నివేదింపబడినాడు.

కాని 2 దిన. 33వ అధ్యాయంలోగల నివేదికలలోని మూడవ, నాలుగవ మరియు ఐదవ విభాగము, 2 రాజుల గ్రంథంలోని నివేదికకు విచిత్రంగా భిన్నమైనదై యుంటున్నది. మూడవ విభాగంలో అనగా, వచనములు 10-13లో, భవిష్యత్తులో యూదా బహిష్కరింపబడుననే 2 రాజుల గ్రంథంలోని ప్రవచనమును చేర్చడానికి చరిత్రకారుడు ఇష్టపడలేదు. దానికి బదులుగా, మనష్షే తానే తన సొంత జీవిత కాలములో బబులోను దేశానికి బహిష్కృతుడయ్యాడని చరిత్రకారుడు ప్రకటించాడు. అచ్చట ఉన్నప్పుడు, మనష్షే తన పాపములను గూర్చి మారుమనస్సు నొంది, పాపక్షమాపణ పొందాడు. ఆ తరువాత, నాలుగవ విభాగంలో అనగా, 14-17 వచనాలలో, మనష్షే చేపట్టిన దౌర్జన్యమును పేర్కొనుటకు బదులుగా, మనష్షే యెరూషలేమునకు తిరిగి వచ్చి, పట్టణమును పునఃనిర్మించి, దేవుని ఆలయములో సరైన విధంగా ఆరాధించు విధానమును పునరుద్ధరించాడని చరిత్రకారుడు నివేదించాడు. చివరిగా, 2 దిన. 33:18-20లో, మనష్షే ఏలుబడి యొక్క ముగింపు మనష్షే మారుమనస్సు ప్రార్థనకు సంబంధించిన మరొక ఉల్లేఖనమును చేర్చుతూ, 2 రాజుల గ్రంథంలో ఉన్న దాని కంటె విస్తృతమవుతున్నది.

2 రాజుల గ్రంథంతో పోల్చినట్లయితే, చరిత్రకారుని రికార్డు ఎక్కువగా నిశ్చయాత్మకమైనదై యున్నది. ఈ రెండు నివేదికలు మనష్షే చేసిన భయంకరమైన పాపములను తెలియజేయుచున్నవి; 2 రాజుల గ్రంథం ప్రవక్త యొక్క ఖండనను మరియు మనష్షే యెరూషలేము పట్టణస్థులకు విరోధంగా చేపట్టిన దౌర్జన్యమును



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

నివేదిస్తున్నది. కాని చరిత్రకారుడు 2 రాజులు గ్రంథంలో గల కథలోని ఈ భాగములను వదిలిపెట్టాడు. దానికి బదులుగా, మనష్షే దేశబహిష్కృతుడుగా చేయబడ్డాడనియు, మారుమనస్సు పొంది ఆ మీదట క్షమింపబడిన విషయాన్ని చరిత్రకారుడు చేర్చాడు. మనష్షే యెరూషలేమునకు తిరిగి వచ్చి, పట్టణమును మరియు దేవాలయమును పునరుద్ధరించాడనే విషయాన్ని కూడా అతడు చేర్చాడు. చివరిగా, రెండు నివేదికలు కూడా మనష్షే యొక్క మరణమును గూర్చిన వివరముతో ముగియుచున్నప్పటికిని, 2 దినవృత్తాంతములు మనష్షే యొక్క మారుమనస్సును గూర్చి మరలా జ్ఞాపకం చేయుచున్నది. కాబట్టి, ఒక్క మాటలో చెప్పుకొంటే, 2 రాజుల గ్రంథం మనష్షేను ఎడతెరిపిలేని పాపిగా చూపిస్తున్నది, గాని 2 దిన. అతనిని మారుమనస్సు నొందిన పాపిగా చూపిస్తున్నది.

2 రాజుల గ్రంథం మరియు 2 దినవృత్తాంతముల గ్రంథంలోని ఈ సమాంతర వృత్తాంతముల మధ్య గల వ్యత్యాసములను గూర్చి ఆలోచిస్తూ, మనము మరొక సాహిత్య సంబంధమైన ప్రశ్నను వేసుకొనవలెను. ఈ వృత్తాంతములు ఎందుకింత భిన్నమైనవిగా ఉన్నాయి? మనష్షే జీవితమును గూర్చి ఇవి ఇటువంటి వేర్వేరు దృక్పథములను ఎందుకు తెలియజేయుచున్నవి? ఒక్క మాటలో చెప్పాలంటే, ఈ వ్యత్యాసములు రాజుల గ్రంథాలు మరియు దినవృత్తాంతముల గ్రంథాలు వేర్వేరు రచయితల చేత, వేర్వేరు శ్రోతల కొరకు రచింపబడినవనే వాస్తవము చేత మాత్రమే వివరింపబడగలవు. ప్రతి ఒక్క రచయిత మనష్షే ఏలుబడిని గూర్చిన వృత్తాంతమును తన శ్రోతల ముందుంచుటలో తన సొంత సంకల్పములను కలిగియుండెను.

మనము తరువాత పాఠంలో నేర్చుకొనబోతున్నట్టు, రాజుల గ్రంథం యొక్క రచయిత యెరూషలేము పట్టణము నాశనమగుటకు గల హేతువును గూర్చి, వారు వాగ్దానము చేయబడిన దేశంలో బహిష్కృతులగుటకు గల హేతువును గూర్చి ప్రాథమికంగా బబులోను దేశంలో బహిష్కృతులైయున్న వారికి వివరించడానికి రచించాడు. మనష్షే చేసిన పాపములే దేశం మీదికి ఈ శాపములకు తెచ్చాయనేది అతని జవాబై యుండినది. కాని మనమిదివరకే గమనించినట్టు, చరిత్రకారుని పరిస్థితి చాలా వరకు భిన్నమైనదై యుండినది. పునరుద్ధరింపబడి ప్రయాసపడుచుండిన సమాజము దేవునిని విశ్వసనీయంగా సేవించుచు ముందుకు సాగివెళ్లవలసినదిగా వారిని ప్రేరేపించడానికి చేసిన ప్రయత్నాన్నిబట్టి దేశబహిష్కరణ తరువాత అతడు తన చరిత్రను రచించాడు.

ఈ హేతువునుబట్టియే, తన ఉద్దేశములకు సరిపడునవి, మనష్షే గూర్చిన వాస్తవమైన విషయాలను చరిత్రకారుడు చేర్చాడు. తన సొంత ఇశ్రాయేలు పాఠకుల జీవితములలోని వివరములకు సమాంతరమై యుండినవి, మనష్షే జీవితములోని వివరములను వెలుగులోనికి తెస్తూ అతడీపని చేశాడు. మనష్షే బహు ఘోరంగా పాపం చేశాడు, వారు కూడా అలాగే చేశారు. మనష్షే బబులోనునకు చెరగొనిపోబడ్డాడు, వారు కూడా చెరగొనిపోబడ్డారు. మనష్షే మారుమనస్సు నొందాడు గనుక క్షమింపబడ్డాడు, మరియు వారు కూడా క్షమింపబడ్డారు. అతి ముఖ్యంగా, మనష్షే యెరూషలేమునకు తిరిగి వచ్చిన మీదట, అతడు యెరూషలేము పట్టణమును పునఃనిర్మించి, సరైన ఆరాధనా విధానమును కూడా పునరుద్ధరించాడు, మరియు చరిత్రకారుని శ్రోతలు అతని దినములలో ఎదుర్కొన్న ఆ సవాలే ఇది. వారు యెరూషలేమును పునఃనిర్మించి, యెరూషలేములో దేవునిని సరైన రీతిలో ఆరాధించు విధానమును పునరుద్ధరించడము ద్వారా మనష్షే యొక్క మాదిరిని అనుసరిస్తారా? చరిత్రకారుని యొక్క ముఖ్య విషయము ఇది: యూదా చెరగొనిపోబడుటకు



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

కారణమైన అదే రాజు, వాగ్దాన దేశమునకు తిరిగి వచ్చిన తరువాత రాజ్యమును పునఃనిర్మించి, పునరుద్ధరించినట్లయితే, కచ్చితంగా చరిత్రకారుని సొంత శ్రోతలు కూడా ఇదే పని చేయాలి.

2 దిన. 33వ అధ్యాయంలో గల మనష్షే ఏలుబడిని గూర్చిన సాహిత్య సంబంధమైన ఈ సంక్షిప్త విశ్లేషణ, పాత నిబంధన సాహిత్యం సాధికారమైన దాని సందేశమును తెలియజేయుచున్న విధానమును ప్రశంసించుటలోగల విలువను దృష్టాంతరీకరించుచున్నది. మనము రచయితలు, శ్రోతలు మరియు పాత నిబంధన దస్తావేజుల సాహిత్య సంబంధమైన లక్షణములను పరిగణలోనికి తీసుకొనుచుండగా, పాత నిబంధన ప్రామాణిక గ్రంథంలోనినానా విధములైన భాగాములు రచింపబడుటలోగల ముఖ్య ఉద్దేశములను మనము వివేచింపవచ్చు. ఈ ఉద్దేశములను తెలిసికొని యుండుట, దాని ఆదిమ శ్రోతల కొరకు మాత్రమే కాదు, కాని ఈనాటి మన కోసం కూడా వ్రాయబడిన పాత నిబంధన యొక్క సాధికార సందేశమును మనము గ్రహించగలుగుటకు మనకు సహాయకరంగా ఉంటుంది.

## ముగింపు

ఈ పాఠంలో మనము పాత నిబంధనను ఒక అధికారపూర్వక పుస్తకముల కూర్పుగా, దేవుని ప్రజలు వారెదుర్కొనిన పరిస్థితులలో మార్గనిర్దేశనము నిచ్చుటకు రూపొందింపబడిన ఒక ప్రామాణిక గ్రంథముగా అన్వేషించాము. దేవుని ప్రజలు పాత నిబంధన ప్రామాణిక గ్రంథం యొక్క అధికారమునకు మూడు ముఖ్యమైన విధములుగా ఎలా లోబడ్డారో మనము తెలుసుకొన్నాము. ప్రాతిపదికపూర్వకమైన విశ్లేషణ ద్వారా ఒక అద్దముగా పాత నిబంధనను గూర్చి మనము చేపట్టిన అన్వేషణ ద్వారా, మన సొంత జీవితాలలో తలెత్తు ప్రశ్నలకు అవసరమైయుండిన సమాధానముల కొరకు చిన్న చిన్న ప్రధానాంశములతో సహా, పాత నిబంధన వాక్యభాగాములలోని ప్రధానాంశముల నన్నిటిని చూచుటలో గల విలువను మనము నేర్చుకొన్నాము. చరిత్ర సంబంధమైన విశ్లేషణలో బైబిలును ఒక కిటికీగా ఉపయోగించుట ద్వారా, పాత నిబంధన నివేదించుచున్న చరిత్ర సంబంధమైన సంఘటనల యొక్క ప్రాముఖ్యతను మనము తెలుసుకొన్నాము. సాహిత్య సంబంధమైన విశ్లేషణ ద్వారా పాత నిబంధనను ఒక పటముగా చూచుట వలన, పాత నిబంధన వాక్యభాగములు దేవుని ప్రజలపై ప్రదర్శింపవలెనని రూపొందింపబడిన ముఖ్యమైన ఉద్దేశములను లేదా ప్రభావములను ఎలా వివేచించాలో మనము నేర్చుకొన్నాము.

పాత నిబంధన ప్రామాణిక గ్రంథమును గూర్చిన ఈ సర్వేక్షణను మనము తరువాత పాఠములలో కొనసాగించుచుండగా, మనము ఈ మూడు అందుబాటులకు మరలా పలుమార్లు మరలుదుము. పాత నిబంధనను ఈ మూడు సానుకూలమైన విషయాలుగా అన్వేషించుట, పాత నిబంధన ప్రామాణిక గ్రంథం గతంలో దేవుని ప్రజలను నడిపించిన విధానమును మనము గ్రహించడానికి మాత్రమే సహాయకరంగా ఉండదు. ఈనాడు సహితం పాత నిబంధన మనకు సాధికార మార్గనిర్దేశకమైయున్న అనేక విధానాలను గమనించు విషయంలో కూడా అది మనకు సహాయకరంగా ఉంటుంది.